నేటి దినపత్రిక
సూర్య
17 వ వసంతంలోకి
వైయస్సార్ కడప జిల్లా | అన్నమయ్య జిల్లా
ఆదివారం 4 ఫిబ్రవరి 2024 : పేజీలు 12

# ఎన్నికల నిర్వహణలో బిఎల్వోల పాత్ర అత్యంత కీలకం

- కలెక్టర్ అభిషిక్త్ కిషోర్



**రాజంపేట, ప్రతినిధి మేజర్ న్యూస్:** ఎన్నికల నిర్వహణలో బిఎల్ వోల పాత్ర అత్యంత కీలకమని జిల్లా కలెక్టర్ అభిషిక్త కిషోర్ పేర్కొన్నారు. శనివారం ఉదయం రాజంపేటలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఏర్పాటుచేసిన పోలింగ్ కేంద్రాలను, నందలూరు మండలం ఎర్ర చెరువు పల్లె గ్రామంలోని మండల పరిషత్ పాఠశాల నందు ఉన్న పోలింగ్ కేంద్రాన్ని ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ పోలింగ్ కేంద్రాలలో ఉన్న బిఎల్ఓ లను ఎన్నికలకు సంబంధించిన వివిధ ఫారంల గురించి పలు ప్రశ్నలు అడిగారు. పోలింగ్

మిగతా 2లో

## సమయపాలన పాటించని ఎంపీడీవో కార్యాలయ సిబ్బంది



2వ

## ఒక్క ఛాన్స్ అని రాష్ట్రాన్ని నాశనం చేసిన జగన్ రెడ్డి



4వ

## అన్నివర్గాల ప్రజలకు మేలుచేసేలా జగన్ రెడ్డి పరిపాలన



4వ

# అమ్ముకునోళ్లకు అమ్ముకున్నంత





### -అక్రమ సంపాదనకు వరంగా బెల్ట్ షాపులు

### -రోజుకు 150 నుండి 200 బాటిల్ల వరకు అమ్మకం

**చెన్నూరు మేజర్ న్యూస్:** అమ్ముకున్నోళ్లకు అమ్ముకున్నంత అన్నట్లుగా మారిపోయింది చెన్నూరులో మద్యం వ్యాపారం. అడ్డదారుల్లో అక్రమ సంపాదన ధ్యేయంగా నడిచే కొందరికి బెల్ట్ షాపులు వరంగా మారాయి. మద్యానికి బానిస అయిన వారికీ బ్లాక్ లో అధిక ధరలకు అమ్మి సొమ్ముచేసుకుంటున్నారు. కాకపోతే 100 రూపాయలు బాటిల్ పై సమయాన్ని బట్టి అధికంగా ఇవ్వాల్సిందే.కానీ ఒకే వ్యక్తి మూడు చోట్ల కేంద్రాల్లో ఏర్పాటు చేసుకుని మద్యం విక్రయాలు జరుపుతున్నట్లు సమాచారం.అయితే అతను రోజుకు 150 నుండి 200 బాటిల్ వరకు మద్యం అమ్ముతాడని ప్రచారం జరుగుతుంది.ఇంత జరుగుతున్నా ఈ విషయం పోలీసులకు తెలుసా? తెలియదా? అని చెన్నూరులోని ప్రజలు చర్చించుకుంటున్నారు. ఇలా మండల వ్యాప్తంగా ప్రతి గ్రామంలోనూ బెల్ట్ షాపులు ఏర్పాటు చేసుకుని ఆ బెల్ట్ షాపుల్లో విచ్చలవిడిగా అధిక ధరలకు మద్యం అమ్ముతున్నారన్న ప్రచారం ఎక్కువగా వినిపిస్తోంది.ఆమత్యం ఇతర రాష్ట్రాల నుండి కూడా మద్యం తెప్పిస్తున్నారన్న ప్రచారం కూడా ఉంది.ఎక్కడ చూసినా మద్యం బాటిల్లే మద్యం తాగే వారే కనిపిస్తున్నారని మహిళలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని అంటున్నారు.ఏ సమయమైనా సరే డబ్బులు ఎక్కువ ఇస్తే సులువుగా మద్యం దొరుకుతుందని మందు బాబులు అనుకుంటున్నారు.ఒక్క పక్క ఉన్నతాధికారులు బెల్ట్ షాపులు నిర్వహించవద్దు ఎక్కడ ఉన్నాయని తెలిసినా లేదా సమాచారం ఇచ్చిన చర్యలు తీసుకుంటామని చెప్పడం జరుగుతుందని కాకపోతే చెన్నూరులో కొన్ని షాపుల్లో యదేచ్ఛగా మద్యం విక్రయాలు జరుగుతున్నట్లు ఆరోపణలు వెలువెత్తుతున్నాయి.బెల్ట్ షాపులు నిర్వహిస్తున్న ప్రాంతాలలోని కుటుంబీకులు నిత్యం ఇబ్బందులు పడుతున్నట్లు పగలు రేయి అన్న తేడా లేకుండా ఎల్ల వేళలా ఇళ్ల మధ్యలోనే మద్యం అమ్మకాలు ఏంటని కొందరు ప్రశ్నిస్తున్నారు.ఏది ఏమైనా బెల్ట్ షాప్ యజమానుల జీవితాలు మూడు క్వాటర్లు ఆరు ఫుల్లులుగా సాగుతోందని ప్రజలు చర్చించుకుంటున్నారు.ఏది ఏమైనా బెల్టు షాపుల నిర్వహణ పై ప్రత్యేక ద్రుష్టి సారించి నిర్మూలించాలని ప్రజలు కోరుతున్నారు.

# వైయస్ఆర్ ఆసరా నాలుగవ విడత సంబరాలు

### -మహిళా డైరీలను ప్రారంభించిన ఎంపీ

**చక్రాయపేట మేజర్ న్యూస్:**చక్రాయపేట మండలం పొదుపు సంఘాలకు వైయస్ఆర్ ఆసరా నాలుగవ విడత మెగాచెక్కును అక్క చెల్లెమ్మలకు అందజేసి, అనంతరం చిలేకాంపల్లె గ్రామంలో గ్రామసచివాలయం, రైతుభరోసా కేంద్రం, విలేజ్ హెల్త్ క్లినిక్, డిజిటల్ లైబ్రరీ మరియు జగనన్న పాల వెల్లువ మహిళా డైరీ లను జిల్లా ఎంపీ అవినాష్ రెడ్డి మరియు చక్రాయపేట మండల వైకాపా ఇన్చార్జ్ వైయస్ కొండారెడ్డి చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ కార్యక్రమాల్లో భాగంగా ముందుగా పులివెందులలోని ఎంపీ అవినాష్ రెడ్డి నివాసం వద్ద ప్రజా దర్బార్ కార్యక్రమాల్లో భాగంగా ప్రజల నుండి పలు వినతులను స్వీకరించి కొన్నింటిని సత్వరమే పరిష్కార మార్గాన్ని చూపించి ,మరికొన్నింటిని సంబంధిత అధికారులకు సిఫారసు చేయడం జరిగింది. అనంతరం చక్రాయపేట మండలంలో వైయస్సార్ ఆసరా మరియు పలు అభివృద్ధి ప్రారంభోత్సవ సందర్భంగా ఎంపీ అవినాష్ రెడ్డి మహిళల ఉద్దేశించి మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాల్లో ముందుండాలని, ముఖ్యమంత్రి జగనన్న అందించినటువంటి వైయస్సార్ ఆసరా ప్రతి మహిళ సద్వినియోగపరచుకొని ఆర్థికంగా ఎదగాలని తెలిపారు. వాటిలో భాగంగా రైతుభరోసా కేంద్రం, విలేజ్ హెల్త్ క్లినిక్, డిజిటల్ లైబ్రరీ ,జగనన్న పాల వెల్లువ మహిళా డైరీ లను ప్రారంభించడం జరిగిందని, రానున్న సార్వత్రిక ఎన్నికలలో జగనన్నకు ప్రతి ఒక్కరు అండగా నిలిచి మరోసారి మళ్లీ ముఖ్యమంత్రి చేసుకోవలసినటువంటి బాధ్యత మన అందరిపై ఉన్నదని మీ విలువైన ఓటును ఫ్యాన్ గుర్తుకు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో డ్వాక్రా సంఘాలు డ్వాక్రా మహిళలు ఆర్పీలు చక్రాయిపేట మండల వైకాపా నాయకులు కార్యకర్తలు సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# వైకాపాను ఓడించేందుకు ప్రజలు సిద్ధమే

**వేంపల్లె మేజర్ న్యూస్:** వైకాపాను ఓడించేందుకు రాష్ట్ర ప్రజలందరూ సిద్ధంగా ఉన్నారని ఆమ్ఆద్మీపార్టీ జిల్లా కోఆర్డినేటర్ రహంతుల్లా పేర్కొన్నారు. శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ సిఎం జగన్ ఎన్నికల సిద్ధం అన్న ప్రచార స్లోగన్ పై మండిపడ్డారు. గత ఎన్నికల ప్రచారంలో వైకాపా వస్తే సంపూర్ణ మద్యపాన నిషేధం విధిస్తామని తప్పుడు హామీ ఇచ్చారన్నారు. మద్యనిషేధం కాదు కదా నాసిరకమైన కొత్త పేర్లతో మందు బాబుల కష్టార్జితం రక్తాన్ని పీల్చుకుంటున్నారని ఆవేదన వెలిబుచ్చారు. అలాగే పేదలకు 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, కళ్యాణలక్ష్మి, షాదితోఫా పథకాలు అమలు చేస్తామని నమ్మించి, అందుకు నిభందనలు పెట్టి మోసం చేశారని ఆరోపించారు. అంతేకాకుండా

మిగతా 2లో

## సమయపాలన పాటించని ఎంపీడీవో కార్యాలయ సిబ్బంది



**చిట్వేలి మేజర్ న్యూస్:** అన్నమయ్య జిల్లా చిట్వేలు మండలం మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయ సిబ్బంది పనితీరు పలు విమర్శలకు కావిస్తుంది ఉదయం 11 గంటలు అయినప్పటికీ ఎంపీడీవో కార్యాల యంలో సీనియర్ అసిస్టెంట్ తప్ప మిగతా సిబ్బంది ఎవరు హాజరు కాకపోవడం పనులు కోసం వచ్చిన ప్రజలు ఎదురుచూస్తూ ఉన్నారు. ఈ విధంగా ఉంటే ప్రజా సమస్యల పరిష్కారమయ్యే దానికి అవకాశం ఉండదని కాబట్టి అధికారులు కచ్చితంగా వారు సమయపాలన పాటించాలని ప్రజలు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు . మండల ఉన్నతాధికారులు పరిస్థితి ఇలా ఉంటే క్రింది స్థాయి సిబ్బంది ఇంతవరకు హాజరవుతారని ప్రజల ప్రశ్నించడం జరిగింది అధికారులు వెంటనే స్పందించి సమయపాలన అనుకూలంగా పనిచేసే విధంగా వారు నీ ప్రోత్సహిస్తారని అలా లేనిపరిస్థితిలో వారిపై జిల్లా స్థాయి ఉన్నత అధికారులు చర్యలుతీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## రాజంపేట ఆర్డీవోగా మోహన్ రావు బాధ్యతలు స్వీకరణ

**రాజంపేట ప్రతినిధి మేజర్ న్యూస్ :** రాజంపేట రెవెన్యూ డివిజనల్ అధికారిగా టి. మోహన్ రావు బాధ్యతలు చేపట్టారు.ఇక్కడ ఆర్డీవో గా పనిచేస్తున్న జి. రామకృష్ణారెడ్డి పదోన్నతిపై అనంతపురం డిఆర్ ఓగా వెళ్లారు. దీంతో గుంటూరు పర్యాటక శాఖ లో పనిచేస్తున్న టి. మోహన్ రావు ను రాజంపేట ఆర్డీవోగా నియమిస్తూ ప్రభుత్వం నుంచి ఉత్తర్వులు జారీ చేశారు. ఈ మేరకు మోహన్ రావు అన్నమయ్య జిల్లాకు విచ్చేసి కలెక్టర్ అభి శిక్తి కిషోర్ ను కలిసి రిపోర్టు చేశారు. అనంతరం రాజంపేట ఆర్డీఓ కార్యాలయానికి చేరుకుని బాధ్యతలు చేపట్టారు. నూతనంగా బాధ్యతలు చేపట్టిన ఆర్డీవో మోహన్ రావు ను రాజంపేట రెవెన్యూ డివిజన్లోని తాసిల్దార్లు రెవెన్యూ సిబ్బంది కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ డివిజన్ లోని ప్రజల సమస్య లను పరిష్కారం చేయడమే తమ విధి అన్నారు.

## తహసిల్దార్ బాల నరసింహులుని సత్కరించిన పైడిపల్లి కిషోర్



**తొండూరు మేజర్ న్యూస్:** తొండూరులోని తాసిల్దార్ ఆఫీసు నందు విధి నిర్వహణ లో భాగంగా సత్య సాయి జిల్లాకు బదిలీ అయినా తొండూరు తహసిల్దార్ బాల నరసింహులు ని మర్యాదపూర్వకంగా కలిసి దుశ్శాలువా పూలమాల పండ్లతో డిస్టిక్ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ నెంబర్ మరియు ఎస్పీఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు పైడిపల్లి కిషోర్ సత్కరించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తాసిల్దారు ఓర్పు సహనంతో ప్రజల పక్షపాతిగా తొండూరు మండల ప్రజల అభిమానాన్ని సంపాదించుకున్నారని మరలా తిరిగి ఎలక్షన్ డ్యూటీ అనంతరం తిరిగి తొండూరుకు వచ్చి రెవెన్యూ విధానాన్ని గాడిలో పెట్టాలని అనేక మందికి విధి నిర్వహణ విధి విధానం మరియు క్రమశిక్షణ ఒత్తిడిలో జయించడం ఎలా అను మరికొన్ని విధి విధానాలు నేర్పించిన ఓ బాటసారి మాకు దూరమవుతున్న సందర్భంగా కన్నీటి ప్రద్వాలతో తెలియజేస్తూ మీకు ఆ భగవంతుడు ఆయుష్ ఆరోగ్యాలను ప్రసాదించాలని కోరుకుంటూ ఉన్నాము. ఈ కార్యక్రమం నందు ఎక్స్ వార్డ్ మెంబర్ ప్రొద్దుటూరు వెంకటరమణ మరియు రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## నూతన కలెక్టర్‌ను మర్యాద పూర్వకంగా కలిసిన ఎమ్మెల్యే కొరముట్ల

**రైల్వే కోడూరు మేజర్ న్యూస్:**రైల్వే కోడూరు శాసన సభ్యులు, ప్రభుత్వ విప్ కొరముట్ల శ్రీనివాసులు మర్యాద పూర్వకంగా నూతన కలెక్టర్ అబిషిక్తి కిషోర్ ను శనివారం సాయంత్రం రాయచోటి కలెక్టరేట్ నందు, మర్యాద పూర్వకంగా కలిసారు.అనంతరం నూతనంగా కలెక్టర్ బాధ్యతలు చేపట్టిన నేపథ్యంలో జిల్లా నూతన కలెక్టర్ ఎం. అభిషిక్త్ కిశోర్ని శాలువాతో సన్మానించి పుష్ప గుచ్ఛం ప్రభుత్వ విప్, శాసన సభ్యులు కొరముట్ల శ్రీనివాసులు అందజేశారు.రైల్వే కోడూరు నియోజకవర్గంలో పలు రకాల సమస్యలు గురించి చర్చించారు.



## మెడికల్ కాళాశాలలో బెడ్ల ఏర్పాట్లు పరిశీలించిన అధికారులు

**మదనపల్లి మేజర్ న్యూస్ :** మదనపల్లి మెడికల్ కళాశాలలో మెడికోల శిక్షణ కోసం, రోగులకు బెడ్ల ఏర్పాట్లను మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్ జమున, ఎం ఎస్ రాజు, ఆర్ ఎంఓ ప్రసాద్ రాజు తదితరులు శనివారం పరిశీలించారు. జిల్లా ప్రభుత్వాసుపత్రి మెడికల్ కళాశాలగా ఏర్పాటై ఏడాది కావస్తున్న తరుణంలో, మెడికల్ కళాశాలను నడపడానికి ఆ శాఖ అధికారులు అన్ని ఏర్పాట్లు చేస్తున్నారు. ఇప్పటికే 16 మంది హెచ్ ఓడిలు, 46మంది ప్రొఫెసర్లు, ఇతర సిబ్బంది మొత్తం 18 విభాగల లోని కొంత మంది ఆసుపత్రి విధుల్లో ఇప్పటికే చేరి రోగులకు మెడికల్ కళాశాలలో వైద్య సేవలు అందిస్తున్నారు.

## వైకాపాను ఓడించేందుకు ప్రజలు సిద్ధమే



**(మొదటి పేజీ తరువాయి)**పాపాగ్నీ నది నుంచి ప్రజలకు తాగునీరు అందించడంలో వైకాపా ప్రభుత్వం విఫలమైందని విమర్శించారు. బోరునీరు తాగి నిత్యం ప్రజలకు అనారోగ్య సమస్యలు తలెత్తుతున్నాయని, దీనిపై సంబంధిత అధికారులకు ఎన్నిసార్లు విన్నవించినా ఫలితం లేదన్నారు. అమ్మఒడి పథకం ప్రతిబిడ్డకు అని చెప్పి, ఒకే బిడ్డకు ఇవ్వడం..అందులో కోతలు విధించడం మోసం కాదా అంటూ ప్రశ్నించారు. రాష్ట్రాన్ని అప్పుల ఊబిలోకి నెట్టేసి, మేము సిద్ధం అంటూ పెద్ద పెద్ద బ్యానర్లతో ఫోటోలు వేసుకుంటే ప్రజలు ఎలా నమ్ముతారని నిలదీశారు. ప్రజలు వైకాపా ప్రభుత్వాన్ని ఇంటికి పంపేందుకు సిద్ధంగా ఉన్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆప్ నేతలు అబ్దుల్ రజాక్, షఫీ, ఖదీర్, సలీం అహ్మద్ తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల నిర్వహణలో బిఎల్వోల పాత్ర అత్యంత కీలకం

**(మొదటి పేజీ తరువాయి)** కేంద్రాలలో ఉండవలసిన సౌకర్యాలను పరిశీలించి, సౌకర్యాలలో ఎటువంటి లోపాలు ఉండ కుండా చర్యలు తీసుకోవాలన్నారు. పోలింగ్ కేంద్రాల యొక్క మ్యాపులను పరిశీలించి ఆ మ్యాపుల ప్రకారం పోలింగ్ కేంద్రాలను పూర్తిస్థాయిలో ఏర్పాటు చేయాలని మండల సర్వేయర్లను మరియు మండల తాసిల్దార్లను ఆదేశించారు. ఎన్నికలు సజావుగా జరగాలంటే బిఎల్ఓల పాత్ర ఎంతో ముఖ్యమని, వారు నిర్వర్తించాల్సిన బాధ్యతలలో ఎటువంటి లోపాలు లేకుండా చూసుకోవాలని ఆదేశించారు. అనంతరం రాజంపేట ఆర్డిఓ కార్యాలయాన్ని సందర్శించి కార్యాలయం లోని వివిధ భాగాలను పరిశీలించారు. ఆర్డీవో కార్యాలయంలో ఈవీఎం మెషిన్ల ద్వారా ఓటు వేసే విధానాన్ని ప్రజలకు తెలిపేందుకు ఏర్పాటు చేసిన ఈవీఎం ప్రదర్శన కేంద్రాన్ని పరిశీలించి స్వయంగా ఓటు వేసి రిజిస్టర్లో సంతకం చేశారు. ఈ తనిఖీలో రాజంపేట ఆర్డిఓ మోహన్‌రావు, రాజంపేట మండల తహసిల్దార్ సుబ్రహ్మణ్యం రెడ్డి, బిఎల్వోలు పాల్గొన్నారు.



## రాజకీయాలకు అతీతంగా సంక్షేమ పథకాలు

**మదనపల్లి మేజర్ న్యూస్ :** మదనపల్లె నియోజకవర్గం వైయస్సార్సీపి ఇంచార్జ్ నిస్సార్ అహ్మద్ కు రామసముద్రం మండలం,చెంబకూరు ప్రజలు అపూర్వ స్వాగతం పలికారు.మాజీ ఎమ్మెల్యే డాక్టర్ దేశాయ్ తిప్పారెడ్డి,ఎమ్మెల్సీ నరేష్ కుమార్ రెడ్డి,ఏపీఎండీసీ ఛైర్మన్ షమీం అస్లాం,మున్సిపల్ వైస్ చైర్మన్ జింక వెంకటా చలపతితో కలిసి శనివారం ఆయన రామసముద్రం మండలంలో విస్తృతంగా ప్రకటించారు.వీరందరికీ స్థానిక ప్రజలు పూలవర్షం కురిపించి ఘన స్వాగతం పలికారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఓవైపు ప్రజా సంక్షేమం,మరోవైపు రాష్ట్ర అభివృద్ధి కోసం ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అహర్నిశలు శ్రమిస్తున్నారన్నారు.కుల,మత,రాజకీయాలకు అతీతంగా సంక్షేమ పథకాలు అందజేస్తూ దేశానికే ఆదర్శవంతమైన పాలన అందిస్తున్నారని కొనియాడారు.ఇక మదనపల్లి నియోజకవర్గం అభివృద్ధిపై ఎంపీ పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి ప్రత్యేక శ్రద్ధ వహిస్తున్నారన్నారు.సంక్షేమ పథకాలు సక్రమంగా అందాలంటే ప్రజలు వైఎస్ఆర్సిపిని మరోసారి ఆదరించాలన్నారు.కావున త్వరలో జరగబోవు శాసనసభ ఎన్నికల్లో మదనపల్లి ఎమ్మెల్యేగా నిస్సార్ అహమద్,రాజంపేట ఎంపీగా పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి,ముఖ్యమంత్రిగా జగన్మోహన్ రెడ్డిని గెలిపించుకుందామని వారు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ నాయకులు,కార్యకర్తలు స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# రైలు కిందపడి యువకుడు బలవన్మరణం..

### -ఆన్లైన్ గేమ్‌లతో లక్షలు పోగొట్టుకుని ఆత్మహత్య..

### -మృతుడు మదనపల్లి వాసిగా గుర్తింపు....



**మదనపల్లి మేజర్ న్యూస్ :** స్థానికంగా ఉన్న మహేంద్ర ఫైనాన్స్లో పని చేస్తే పోయి యువకుడు ఆన్లైన్ గేమ్ లో లక్షల పోగొట్టుకున్నాడు. చేసిన అప్పులు తీర్చలేక తీవ్ర మనస్థాపం చెంది జీవితంపై విరక్తితో రైలు కిందపడి బలవన్మరణం చెందాడు. కలికిరి సమీపంలో జరిగిన విషాదకర ఘటనకు సంబంధించి మృతుని కుటుంబ సభ్యులు, కదిరి రైల్వే హెడ్ కానిస్టేబుల్ బాషా తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి... మదనపల్లి మండలం కొండ మారేపల్లి పంచాయతీ, ఇసుకనూతపల్లి పిఎన్ఆర్ కాలనీలో కాపురం ఉంటున్న పెద్దారెడ్డి కుమారుడు సోమశేఖర్ రెడ్డి(25) స్థానికంగా ఉన్న మహేంద్ర కంపెనీలో అకౌంటెంట్ గా పని చేస్తాడు. ఈ క్రమంలో సెల్ఫోన్ ద్వారా ఆన్లైన్ గేమ్ లాడి సుమారు లక్షల్లో పోగొట్టు కున్నాడు. వాటిని తీర్చాడానికి అప్పులు చేశాడు. దానికి తోడు అప్పులోళ్ల వేధింపులు అధికమై వాల్మీకిపురం- కలికిరి మార్గంలోని కలికిరి వద్దకు శుక్రవారం రాత్రి వెళ్ళాడు. రైలు కిందపడి ఆత్మహత్య చేసుకున్నాడు. శనివారం ఉదయం స్థానికులు గుర్తించి రైల్వే పోలీసులకు సమాచారం అందించారు. ఘటన స్థలానికి చేరుకున్న కదిరి రైల్వే హెచ్ సి బాషా మృతదేహాన్ని పరిశీలించి మృతుని కుటుంబీకులకు సమాచారం అందించారు. పంచనమానంతరం పోస్టుమార్టం కోసం వాల్మీకిపురం ప్రభుత్వాసుపత్రికి మృతదేహాన్ని తరలించారు. మృతుని తండ్రి పెద్దారెడ్డి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు ప్రారంభించారు.

**ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గ్రామీణ నీటిపారుదల సంస్థ కడప : విభాగము**

**షార్ట్ టెండర్ ప్రకటన**

**టెండర్ నోటీస్:- నెంబర్ 13/ఈఈ/ఆర్ఇసి/కెడిపి 2023-24. తేదీ 03.02.2024. వైయస్సార్ కడప జిల్లా నందు 572.96 లక్షల అంచనా విలువగల వివిధ గ్రాంట్స్ క్రింద మంజూరైన 31 పనుల కొరకు సీల్ చేసిన టెండర్లు కోరబడుతున్నవి.టెండర్ షెడ్యూల్ దరఖాస్తు చివరి తేదీ:- 06.02.2024. టెండర్ స్వీకరణకు చివరి తేదీ.9.2.2024 మధ్యాహ్నం 3గంటల వరకు. మిగతా వివరములకు. కార్యాలయ పనివేళ యందు సంప్రదించవలసినదిగా కోరడమైనది.**

సం/. కార్యనిర్వక ఇంజనీర్ కడప డివిజన్. కడప

## ఎంపీడీవో కు ఘనంగా వీడ్కోలు

**తంబళ్లపల్లె, మేజర్ న్యూస్:** తంబళ్లపల్లె మండల ఎంపీడీవో సురేంద్రనాథ్ ఎన్నికల నియమావళి లో భాగంగా రాయచోటికి బదిలీ అయ్యారు. ఈ సందర్భంగా శనివారం ఎంపీపీ అనసూయ నారాయణరెడ్డి, ఎంఈఓ త్యాగరాజు మరియు సిబ్బంది ఎంపీడీవో కు శాలువతో సన్మానించి ఘనంగా వీడ్కోలు ఏర్పాటు చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ మండల అభివృద్ధికి చేసిన సేవలు చిరస్మరణీయమని ఎంఈఓ త్యాగరాజు కొనియాడారు. గతంలో ఏ ఎంపీడీవో చేయని అభివృద్ధి సురేంద్రనాథ్ చేయడంతో పాటు ప్రజాప్రతినిధులు, అధికారుల సమన్వయంతో ప్రజాహిత కార్యక్రమాలను విజయవంతం చేసిన ఘనత ఆయనకే దక్కినట్లు చెప్పారు. ఎంపీడీవో సురేంద్రనాథ్ మాట్లాడుతూ తంబళ్లపల్లె అభివృద్ధికి ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథరెడ్డి, ప్రజా ప్రతినిధులు, అధికారులు ఇచ్చిన సహకారంతోనే ఈ అభివృద్ధి సాధ్యమైందని వారి సహకారం మరువలేనని వారు చూపిస్తున్న ఆదరణతో ఎన్నికల అనంతరం తిరిగి ఇక్కడికే రావాలని ఉందని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ ఎంపీడీవో ఆనంద్ కుమార్, వైస్ ఎంపీపీ కోటిరెడ్డి, సర్పంచ్ మైనుద్దీన్, ఆర్ బి కె చైర్మన్ రెడ్డి మల్ రెడ్డి, సర్పంచుల సంఘం అధ్యక్షుడు సుధాకర్ రెడ్డి, ఏపిఓ అంజనప్ప, ఏఈ అశోక్, ఇన్చార్జి ఈఓ ఆర్ డి రాజశేఖర్ నాయక్, కార్యదర్శుల సంఘం నాయకుడు నరసింహులు, బీసీ నాయకుడు రామ్మూర్తి, కార్యాలయ సిబ్బంది బాలకృష్ణ నాయక్, వివేకానంద, మండలంలోని సర్పంచులు, ఎంపీటీసీలు, కార్యదర్శులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.



## జొన్నలను మద్దతుధరతో కొనుగోలు ప్రభుత్వం కొనుగోలు

### - వ్యవసాయ అధికారి అమర్నాథరెడ్డి

**దువ్వూరు, మేజర్ న్యూస్:** దువ్వూరు మండలంలోని జొన్న సాగు చేసిన రైతులకు ప్రభుత్వం మద్దతు ధరతో కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేయుటకు డిఎం సివిల్ సప్లై అర్జున్ రావు మరియు టెక్నికల్ అధికారి సాయి సాహితి మండలంలో పర్యటించినట్లు మండల వ్యవసాయ అధికారి అమర్నాథ్ రెడ్డి తెలిపారు . శనివారము దువ్వూరులోని జొన్న సాగుచేసిన రైతుల పొలాల్లో జొన్నల నమూనాలను పరిశీలించారు. ఈ సందర్భంగా డిఎం సివిల్ సప్లైఅర్జున్ రావు, వ్యవసాయ అధికారి అమర్నాథ్ రెడ్డి లు మాట్లాడుతూ తెల్లజొన్నలను ప్రభుత్వము మద్దతు ధరతో క్వింటా 3180 రూపాయలతో కొనుగోలు చేస్తుందని రైతులు ప్రభుత్వానికి అమ్మాలనుకున్నవారు తమ నమూనాలను రైతు వివరాలతో తమ టెక్నికల్ అధికారి సోమవారం నుంచి దువ్వూరు మండలంలో ఇడమడక, కానగూడూరు, కిష్టం పల్లి, జిల్లెల్ల గ్రామాల గాను కాద గూడూరు రైతు భరోసా కేంద్రంలో అందుబాటులో ఉండురు. మంగళవారం పెద్ద జొన్నవారము, దువ్వూరు, మూడిండ్లపల్లి, నీలాపురం గ్రామాలకు గాను దువ్వూరులో రైతు భరోసా కేంద్రంలో అందుబాటులో ఉంటారు. బుధవారం గుడిపాడు ,చిన్న సింగనపల్లి, భీమునిపాడు, అన్నవు శాస్త్రులపల్లి గాను గుడిపాడు గ్రామంలోని రైతు భరోసా కేంద్రంలో అందుబాటులో ఉంటారు అని వారు తెలిపారు. కావున జొన్న పంట సాగుచేసిన రైతులందరూ ఈ అవకాశం సద్వినియోగం చేసుకోవాలని అధికారులు తెలిపారు.



## 59 వ రోజు బాబు ష్యూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ

### -మాజీ ఎమ్మెల్యే వరదరాజులరెడ్డి, యువ నాయకులు నంద్యాల కొండా రెడ్డి

**ప్రొద్దుటూరు అర్బన్ మేజర్ న్యూస్:** బాబు ష్యూరిటీ బాబు గ్యారెంటీ కార్యక్రమంలో భాగంగా 59 వ రోజు మండల పరిధిలోని దొరసాని పల్లె గ్రామం నందు తెలుగుదేశం పార్టీ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాల ముందస్తు మానిఫెస్టోని ఇంటింటా మాజీ ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డి యువనాయకులు నంద్యాల కొండారెడ్డి ప్రజల వద్దకు వెళ్లి టిడిపి ప్రవేశపెడుతున్న పథకాల గురించి తెలుపుతున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ బచ్చల పుల్లయ్య ,మాజీ మున్సిపల్ చైర్మన్ ఆసం రఘురామి రెడ్డి ,తెదేపా కడప పార్లమెంట్ సెక్రెటరీ సిద్ధారెడ్డి నాగముని రెడ్డి,తెదేపా పట్టణ మాజీ అధ్యక్షుడు ఘంటసాల వెంకటేశ్వర్లు మాజీ సర్పంచ్ పాతకోట భాస్కర్ రెడ్డి,స్థానిక నాయకులు మాడెం సుధాకర్ రెడ్డి,ఎంకాల సుధాకర్ రెడ్డి,నరాల భాస్కర్ రెడ్డి,రమణా రెడ్డి,మధుసూధన్ రెడ్డి, సుధాకర్,సింగరయ్య, శివ,చంటి,నాగరాజు,శేఖర్,వెంకట సుబ్బయ్య,వెంకటేష్,సుందర్, ఆంజనేయులు,ముని కుమార్,కుమార్,సాయి,చెన్న కేశవ, సుబ్బ రాయుడు, అంజన్ నంద్యాల భార్గవ్ రెడ్డి వద్ది బాలుడు లక్ష్మీ పేట గురివి రెడ్డి మార్తల గురివిరెడ్డి అర్కటవేముల కృష్ణారెడ్డి శ్రీధర్ రెడ్డి గోపవరం లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.



## మన్నూరు సీఐగా రవీంద్రనాథ్ బాధ్యతలు స్వీకరణ

**రాజంపేట ప్రతినిధి మేజర్ న్యూస్ :** రాజంపేట మండలం మన్నూరు సీఐగా రవీంద్రనాథ్ శనివారం పదవి బాధ్యతలు చేపట్టారు. మన్నూరు పోలీస్‌స్టేషన్ ఎస్ఐగా పనిచేసిన భక్తవత్సలం రాయచోటికి బదిలీపై వెళ్లారు. మన్నూరు పోలీస్ స్టేషన్ ను అప్‌గ్రేడ్ గా మార్చడంతో అధికారులు ఎస్ఐకి బదులుగా సీఐని నియమించారు. దీంతో నూతన సీఐగా రవీంద్రనాథ్ బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మన్నూరు పరిధిలో శాంతిభద్రతలకు విఘాతం కలగకుండా పటిష్టమైన చర్యలు తీసుకుంటామన్నారు.



## షాదీ మహల్ పూర్తి చేయడంలో వైకాపా ప్రభుత్వం విఫలం

### - టిడిపి మైనారిటీ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎస్.ఏ.మస్తాన్ ఆరోపణ



**మదనపల్లె,మేజర్ న్యూస్ :** ఏపీలో మరికొద్ది రోజుల్లో ఎన్నికల నోటిఫికేషన్ రానున్న నేపథ్యంలో ముస్లిం మైనార్టీల ఓట్లు దండుకోవడానికి మాత్రమే షాదీ మహల్ ను సందర్శించి ఎంపీ సహకారంతో అసంపూర్తిగా ఆగిపోయిన పనులను పూర్తి చేస్తామని వైయస్సార్సీపీ మదనపల్లె నియోజకవర్గ ఇన్చార్జ్ నిస్సార్ అహ్మద్ చెప్పడం హాస్యాస్పదంగా ఉందని టిడిపి మైనారిటీ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎస్.ఏ.మస్తాన్ ఆరోపించారు. శనివారం ఆయన స్థానిక ప్రెస్ క్లబ్ నందు ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ 2018 లో అప్పటి ప్రభుత్వం 56 లక్షలు జిల్లా కలెక్టర్ ఖాతాలో జమ చేస్తూ ఆర్డర్ కాపీ ఇవ్వడం జరిగిందని గుర్తు చేశారు. ఆ పనికి టెండర్లు పిలిచి పూర్తి చేయాల్సి ఉంటే బిల్లులు పెండింగ్ పెట్టి పనులు అడ్డుకొన్నది ఎవరనే విషయం అందరికి తెలుసునన్నారు. అధికార వైకాపాకు చిత్తశుద్ధి ఉంటే టిడిపి ప్రభుత్వం మంజూరు చేసిన 56 లక్షలను సద్వినియోగం చేసుకొని పనులు పూర్తి చేసేవారన్నారు. షాదీ మహల్ షాప్ రూమ్స్ నందు అక్రమంగా బాడుగలు వసూలు చేసిన నిధులను మునిసిపాలిటీలో టాక్స్ రూపంలో జమ చేయకుంటే రెండు రోజుల్లో పోలీసు స్టేషనులో కేసు నమోదు చేస్తామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మహబూబ్ ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

## గుండెపోటుతో వ్యక్తి మృతి

**యర్రగుంట్ల మేజర్ న్యూస్:** మండల పరిధిలోని చిలమకూరు గ్రామం నందు, కమలాపురం నగర పంచాయతీ నెహ్రూ బీడులు కార్మికుడు భాష శనివారం గుండెపోటుతో మృతి చెందాడు. ఎర్రగుంట్ల కలమల్ల పరిసర ప్రాంతాల్లో అంగళ్లకు బీడీలు సరఫరా చేయడానికి వచ్చి చిర్రాజుపల్లె దారిలో టీ షాప్ వద్ద గల బండలపై కూర్చొని అలాగే క్రింద పడిపోయాడని స్థానికులు తెలిపారు. మృతునికి భార్య, ఇద్దరు కుమారులు కలరు.



## తహసిల్దార్‌కు ఘనంగా వీడ్కోలు సన్మానం

**ప్రొద్దుటూరు అర్బన్ మేజర్ న్యూస్:** స్థానిక పట్టణం గత 3 సంవత్సరాల ఐదు నెలలుగా తాహసిల్దార్ ఎ.ఎస్. నజీర్ అహ్మద్ పనిచేయుచున్న ఇక్కడ నుంచి నంద్యాల జిల్లా ఆళ్లగడ్డ బదిలీ అవుతున్న సందర్భంగా తహసిల్దార్ కు ఘనంగా తాహసిల్దార్ కార్యాలయ సిబ్బంది, ఇతరులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా తహసిల్దార్ మాట్లాడుతూ తాను చాలా కష్టపడి చదువుకున్నానని తనతండ్రి తాగుడికి బానిసై ఇంట్లో డబ్బులు ఇచ్చేవాడు కాదని తన తల్లి టైలరింగ్ చేసి కుటుంబాన్ని పోషించేదని చదువు కోసం తాను ఎంతగానో కష్టపడ్డానని ఈ సందర్భంగా పేర్కొన్నారు. పేదవాళ్లు కార్యాలయం వస్తే, వారికి ఎందుకు వచ్చారు అడిగి తెలుసుకొని ఆపని అయ్యేటట్లు చేయాలని, ఎక్కువసార్లు కార్యాలయం చుట్టూ తిప్పుకోకుండా పేదవారికి పనిచేసి పంపాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసిల్దార్ మనోహర్ రెడ్డి, ఎన్నికల విభాగ అజయ్ బాబు, సుదర్శన్, ఆర్ఐలు, సర్వేర్లు, వీఆర్వోలు వీఆర్ఏ లు, కార్యాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా టిడిపినేత జన్మదిన వేడుకలు

**వేంపల్లె మేజర్ న్యూస్:** టిడిపి సీనియర్ నేత డి.వెంకట సుబ్బారెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. శనివారం స్థానిక పులివెందుల రోడ్డులో టిడిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానుల మధ్య కేక్ కట్ చేసి పంచిపెట్టారు. అనంతరం ఆయన మాట్లాడు తూ తన పుట్టిన రోజును టిడిపి నాయకులు, కార్యకర్తల మధ్య నిర్వహించడం సంతోషంగా ఉందన్నారు. అలాగే రానున్న ఎన్నికల్లో టిడిపి ఘన విజయం సాధిస్తుందని.. వచ్చేది టిడిపి ప్రభుత్వమేనని పేర్కొన్నారు. రాష్ట్రాభివృద్ధి, ప్రజల సంక్షేమాభివృద్ధి మాజీ సిఎం చంద్రబాబుతోనే సాధ్యమన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల కన్వీనర్ రామమునిరెడ్డి, సీనియర్ నేత జయచం ద్రారెడ్డి, రమణ, పోతిరెడ్డిశివ, జనసేన సమన్వయకర్త డాక్టర్ హరీష్, గోపాల్ రెడ్డి, రామగంగిరెడ్డి, పాపిరెడ్డి, మల్లి, సుబ్బయ్య, బాలకృష్ణారెడ్డి, రమేష్, మహమ్మద్, రాజారెడ్డి, భానుకిరణ్, పీరా, కోనేటి మహేష్, యుగంధర్, తదితర టిడిపి, జనసేన కార్యకర్తలు పాల్గొన్నారు.



## పేద విద్యార్థులకు విద్యాసామాగ్రి వితరణ

**పులివెందుల మేజర్ న్యూస్:** పులివెందుల లోని పేద విద్యార్థులకు విద్యా సామాగ్రిని వితరణగా అందించారు. పులివెందులలోని నెంబర్ వన్ హాస్టల్ నందుగల 170 మంది విద్యార్థులకు ప్యాడ్స్, పెన్నులు, స్కేలు మొదలగు వాటితో కూడిన విద్యా సామాగ్రిని పదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు దినేష్ ఆధ్వర్యంలోని మిత్ర బృందం వితరణంగా అందజేశారు. ఈ సందర్భంగా దినేష్ మాట్లాడుతూ విద్యార్థులు అంది వచ్చిన అవకాశాలను సద్వినియోగపరచుకుని భవిష్యత్తుకు పునాదులు వేసుకోవాలని వాటికి గాను పదవ తరగతిలో మెరుగైన ఫలితాలు సాధించాలని వారికి సూచించారు. ఈ కార్యక్రమంలో ముని, రజిని, రమేష్, సుబ్బయ్య, సునీల్, జన, వేణు, ఎన్ఎస్ఆర్ శివ, పవన్, నాగభూషణం, మధు మరియు హాస్టల్ సిబ్బంది విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ఏపీ అప్పుల కుప్పగా మార్చిన సీఎం జగన్

**- నిరుద్యోగుల జీవితాలతో చెలగాటమాడుతున్న వైకాపా**

**- టీడీపి నేత,మాజీ మంత్రి అమరనాథ్ రెడ్డి విమర్శలు**



**మదనపల్లె,మేజర్ న్యూస్ :** నిరుద్యోగుల జీవితాలతో వైకాపా ప్రభుత్వం చెలగాటమాడుతోందని, ఎన్నికల సమయంలో మెగా డిఎస్సీ కాదు దగా డిఎస్సీ అని మాజీ మంత్రి నూతనకాల్వ అమరనాథ్ రెడ్డి ఆరోపించారు. శని వారం మదనపల్లి నియోజకవర్గం టిడీపీ కార్యాలయానికి మాజీ మంత్రి నూతనకాలువ అమరనాథ్ రెడ్డి ప్రత్యేక అతిథిగా విచ్చేశారు.ఈ సందర్భంగా మదనపల్లె నియోజకవర్గ తెలుగుదేశంపార్టీ కుటుంబ సభ్యులతో ఆత్మీయ సమావేశం అనంతరం,మదనపల్లి మాజీ శాసనసభ్యులు,నియోజకవర్గ ఇంచార్జి దొమ్మలపాటి రమేష్ ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా అమరనాథ్ రెడ్డి మాట్లాడుతూ అగమ్యగోచరంగా తయారైన రాష్ట్ర భవిష్యత్తు తీర్చిదిద్ది అభివృద్ధి పథంలో నడపాలంటే నారా చంద్రబాబు నాయుడుతోనే సాధ్యమని,రానున్న ఎన్నికల్లో ప్రజలు అభివృద్ధి వైపే ఉంటారని తెలిపారు.జగన్ ప్రభుత్వం రాజకీయ కక్ష సాధింపుల కోసం న్యాయ వ్యవస్థలను ఎరగా ఉపయోగించటంపై తీవ్రంగా మండిపడ్డారు.అనంతరం దొమ్మలపాటి రమేష్ మాట్లాడుతూ యువత భవిష్యత్తు ఆదమరచి మద్యం,గంజాయి వంటి వ్యసనాలకు బానిసలను చేస్తూ రాష్ట్ర భవిష్యత్తును అంధకారంలోకి నెట్టడం ప్రజలు గమనించాలని పేర్కొని,మెగా డిఎస్సీ అని దగా డిఎస్సీ చేశారని,తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉన్నప్పుడు పెట్టుబడులు తీసుకువచ్చి అభివృద్ధి చేశారని,ఇప్పుడు జగన్ అప్పులు చేసి ప్రజలపై భారం మోపుతున్నారని దీనిని ప్రజలు గమనించాలని కోరారు.ఈ కార్యక్రమంలో మదనపల్లి నియోజకవర్గ యువ నాయకులు దొమ్మలపాటి యశశ్వి రాజ్,మదనపల్లె మండల అధ్యక్షులు దేవరింటి శ్రీనివాసులు,పట్టణ అధ్యక్షులు జోలేపాలెం భవాని ప్రసాద్,ఉపాధ్యక్షులు యర్రబల్లి వెంకట్రమణా రెడ్డి,యూనిట్ ఇంఛార్జ్ బొమ్మిశెట్టి పురుషోత్తం,రామిశెట్టి నీలకంఠ,తులసీధర్ నాయుడు,ప్రభాకర్,సికిందర్,చెంద్రాయుడు,గురునాథ్ యాదవ్,జీవీ నాయుడు మరియు తెలుగుదేశం పార్టీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## పేకాట రాయుళ్లు ఆరుగురు అరెస్ట్..

**ములకలచెరువు,మేజర్ న్యూస్:** ములకలచెరువు మండల కేంద్రంలోని ఇంద్ర కాలనీ సమీపంలో శనివారం సాయంత్రం పేకాట ఆడుతున్నారని సమాచారం అందడంతో ఎస్సై సి.టీ స్వామి తన సిబ్బందితో దాడులు జరిపి ఆరుగురు నిందితులను అరెస్ట్ చేసి వారి వద్ద నుండి రూ 4500/- స్వాధీనం చేసుకొని నిందితులపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.ఈ దాడిలో సిబ్బంది పాల్గొన్నారు.

## జనసేన - టిడిపి కార్యక్రమానికి అనూహ్య స్పందన

**- జనసేన నాయకులు శ్రీరామ రామాంజనేయులు**




**మదనపల్లె,మేజర్ న్యూస్ :** ప్రతి ఇంటికి జనసేన – టిడిపి కార్యక్రమానికి అనూహ్య స్పందన నియోజకవర్గం జనసేన నాయకులు శ్రీరామ రామాంజనేయులు పేర్కొన్నారు.తెలుగుదేశం–జనసేన ప్రచారంలో భాగంగా 52 రోజైన శనివారం స్థానిక కదిరి రోడ్డు నుంచి నీరుగట్టువారి పల్లి వరకు ప్రచారం సాగించారు.ఈ కార్యక్రమం జనసేన నాయకులు శ్రీరామ రామాంజనేయులు, దారం అనిత ఆధ్వర్యంలో జరిగింది.ఈ సందర్భంగా వారు వైకాపా ప్రభుత్వానికి ఒక్క అవకాశం ఇవ్వడంతో ప్రజలను ముప్పు తిప్పలు పెడుతున్నారన్నారు.అన్ని రకాల చార్జీలు విపరీతంగా పెంచి ప్రజలను నిలువు దోపిడీ చేస్తున్నారని విమర్శించారు.త్వరలో జరగబోవు శాసనసభ ఎన్నికల్లో ప్రజలు జనసేన–టిడిపి కూటమిని గెలిపించి అభివృద్ధికి బాటలు వేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు నాయని జగదీష్,దారం హరిప్రసాద్ కోటకొండ చంద్రశేఖర్,సుప్రీం హర్ష,సిటిఎం గంగాధర్,సోను, నవాజ్,పద్మావతి, చంద్రశేఖర్,ఆకుల శంకర,అశ్వర్థ మంజుల,జయమ్మ,రెడ్డి రాణి మరియు పెద్ద సంఖ్యలో తెలుగుదేశం,జనసేన కార్యకర్తలు పాల్గొన్నారు.

## కారు ఢీకొని వృద్ధుడికి తీవ్ర గాయాలు

**మదనపల్లి మేజర్ న్యూస్ :** కారు ఢీకొని ఓ వృద్ధుడు తీవ్రంగా గాయపడ్డ సంఘటన కృపలకోట మండలంలో శనివారం సాయంత్రం జరిగింది. ఘటనపై ముదివేడు పోలీసుల కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి... కురబల కోటకు చెందిన పీరాసాబ్ (70) సొంత పని పైన ఊరికి సమీపంలో జాతీయ రహదారిపై ఉండే గ్యాస్ గోడౌన్ దగ్గరకు వచ్చాడు. పని ముగించుకుని తిరిగి ఇంటికి వెళ్లేందుకు రోడ్డు పక్కన నిలబడి ఉండగా కారు వేగంగా వచ్చి ఢీకొనడంతో తీవ్రంగా గాయపడ్డాడు. బాధితున్ని కుటుంబీకులు వెంటనే 108 వాహనములు



స్థానిక జిల్లా ఆస్పత్రికి తరలించారు. ఆస్పత్రి అత్యవసర విభాగం డాక్టర్లు పరీక్షించి అతని పరిస్థితి విషమంగా ఉండడంతో తిరుపతి రుయా ఆసుపత్రికి రిఫర్ చేశారు. ఘటనపై ముదివేది ఎస్ఐ మల్లికార్జున రెడ్డి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

# అన్నివర్గాల ప్రజలకు మేలుచేసేలా జగన్ రెడ్డి పరిపాలన

**-గడపగడప మన ప్రభుత్వం కార్యక్రమంలో**

**వైఎస్ మనోహర్ రెడ్డి**





**పులివెందుల అర్బన్ మేజర్ న్యూస్:** ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అన్ని వర్గాల ప్రజలకు మేలు చేసేలా పరిపాలన కొనసాగిస్తున్నారని గడప గడప కి మన ప్రభుత్వం కార్యక్రమంలో పులివెందుల మున్సిపల్ ఇంచార్జ్ వైయస్ మనోహర్ రెడ్డి పేర్కొన్నారు. శనివారం ఉదయం పులివెందుల మునిసిపాలిటీ పరిధిలోని స్థానిక వెలమ వారిపల్లి సచివాలయ పరిధిలోని బొగ్గుడుపల్లి గ్రామం తదితర ప్రాంతాల్లో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం మునిసిపల్ ఇంఛార్జి వైఎస్ మనోహర్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్, ఏపీ సివిల్ సప్లై డైరెక్టర్ జనరల్ ఆధ్వర్యం లో నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో ముందుగా వార్డు ప్రజలతో ముఖాముఖిగా మాట్లాడుతూ సమస్యలు తెలుసుకుంటూ కొన్నింటి సమస్యలను సత్వరమే పరిష్కరించే విధంగా అధికారులతో మాట్లాడి చర్యలు చేపట్టడం జరిగింది. మరికొన్నింటిని సంబంధిత అధికారులకు సిఫారసు చేస్తూ, రాబోవు రోజులలో జరగబోయే ఎన్నికలలో జగన్మోహన్ రెడ్డి కి మరియు అవినాష్ రెడ్డి కి మద్దతుగా నిలవాలని ప్రజలకు తెలియచేశారు, ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ రమణారెడ్డి రెండవ వైస్ చైర్మన్ హాఫీజ్, కౌన్సిలర్ కోడి రమణ, జేసిఎస్ ఇన్చార్జిలు కిషోర్, చంద్రమౌళి, పురుషోత్తం డేనియల్ కోఆప్షన్ చంద్రమౌళి,ఓ తురు రసూల్, శ్రీరాములు, వీరారెడ్డి, రవి సచివాలయ కన్వీనర్ లు, కొండలరావు, సచివాలయ సిబ్బంది, వైకాపా నాయకులు రవి, సిద్దయ్య, మస్తాన్, మెప్మా సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అప్రెంటిస్ విధానాన్ని రద్దు చేయాలి

**లక్కిరెడ్డిపల్లి మేజర్ న్యూస్:** అప్రెంటిస్ విధానాన్ని రద్దు చేసి డీఎస్సీ వదలాలని ఆపస్ జిల్లా అధ్యక్షుడు నరసింహులు పేర్కొన్నారు. శనివారం స్థానిక జడ్పీ ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయ కార్యవర్గ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఇటీవల జరిగిన రాష్ట్ర ప్రభుత్వ మంత్రివర్గ సమావేశంలో అప్రెంటిస్ విధానాన్ని తిరిగి పునరుద్ధరించాలని నిర్ణయం తీసుకోవడం పట్ల ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ సంఘం తీవ్రంగా వ్యతిరేకిస్తున్నది అని అన్నారు. ఎన్నో సంవత్సరాలుగా పోరాడి అప్రెంటిస్ విధానాన్ని రద్దు చేయడం జరిగినా దివంగత మాజీ ముఖ్యమంత్రి రాజశేఖర్ రెడ్డి అప్రెంటిస్షిప్ చేసిన వారికి రెండు నోషనల్ ఇంక్రిమెంట్లు కూడా ఇవ్వడం జరిగింది.కావున రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని వెనక్కి తీసుకొని యధావిధిగా అప్రెంటిస్ లేకుండా నూతన డిఎస్సీ ని ప్రకటించవలసిందిగా రాష్ట్ర ప్రభుత్వాన్ని ఈ సందర్భంగా కోరారు.జిల్లా మీడియా ఇన్చార్జ్ కె .వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ సంఘం ఏర్పడి 30 సంవత్సరాల పూర్తయిందని అనేక పోరాటాల ద్వారా ఈనాడు జాతీయభావాలతో ఉపాధ్యాయులు స్ఫూర్తి నింపేందుకు పని చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ సంఘం లక్కిరెడ్డిపల్లి మండల ప్రధాన కార్యదర్శి మనోహర్, శ్రీనివాసులు జిల్లా సేవా ప్రముఖ మల్లయ్య మండల ఉపాధ్యక్షులు సాయి చరణ్ యాదవ్ తదితర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



# ఒక్క ఛాన్స్ అని రాష్ట్రాన్ని నాశనం చేసిన జగన్ రెడ్డి

**-వచ్చేది టీడీపీ ప్రభుత్వమే**

**- టిడిపి ఇన్చార్జ్ పుట్ట సుధాకర్ యాదవ్**



**దువ్వూరు, మేజర్ న్యూస్:** గత ఎన్నికల్లో ఒక్క ఛాన్స్ అని చెప్పి అధికారంలోకి వచ్చిన జగన్ ప్రజాస్వామ్య వ్యతిరేక పాలన చేస్తూ ప్రజలను నట్టేట ముంచారని నియోజకవర్గ టీడీపీ ఇన్చార్జి తిరుమల తిరుపతి దేవస్థానముల మాజీ చైర్మన్ పుట్ట సుధాకర్ యాదవ్ పేర్కొన్నారు. శనివారం మండల పరిధిలోని మూడిండ్ల పల్లె, చిన్నబాకరాపురం, రామ్ సాయినగర్ గ్రామలలో సాయంత్రం బాబుషూరిటీ. భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పుట్ట సుధాకర్ యాదవ్ మండల తెలుగుదేశం పార్టీ కన్వీనర్ బోరెడ్డి వెంకటరమణారెడ్డి కలిసి ఇంటింటికీ వెళ్లి ఆప్యాయంగా పలకరించారు. టీడీపీ అధికా రంలోకి వస్తే ప్రజల భవిష్యత్తుకు గ్యారెంటీగా ఆరు పథకాలను ప్రవేశ పెడుతుం దన్నారు. ఈ ఆరు పథకాల ద్వారా మహిళలు అభ్యున్నతి సాధిస్తారన్నారు. యువతకు ఉద్యోగ కల్పన చేయడం కోసం హైటెక్ సిటీ లాంటి సాంకేతిక కేంద్రాలను ఏర్పాటు చేస్తారన్నారు. ప్రతి యువతకు ఉద్యోగాలు కల్పించకపోతే నిరుద్యోగ భృతి ఇవ్వడం జరుగుతుం దన్నారు. ఉద్యోగాలు రావాలంటే తెదేపా అధికారంలోకి రావాలని అన్నారు. ఒక్క అవకాశం అంటూ అధికారంలోకి వచ్చిన వైఎస్ జగన్మోహన్ రెడ్డి యువతకు ఉద్యోగాలు ఇవ్వకపోగా, సాఫ్ట్వేర్ కేంద్రాలు, పరిశ్రమలు పక్క రాష్ట్రాలకు తరలిపోతున్నాయన్నారు. ప్రతి ఏడాది జాబ్ క్యాలెండరు అని చెప్పి ఒక్క ఏడాది కూడా ఉద్యోగ ప్రకటన ఇవ్వలే దన్నారు. నేడు ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో టీచర్, అధ్యాపకుల నోటిఫికేషన్లు వదిలారన్నారు.తనకు ఒక్కసారి శాసనసభ్యులుగా అవకాశం కల్పించాలని ప్రజలను సుధాకర్ యాదవ్ పేర్కొన్నారు.ఇంటింటికీ వెళ్లి ఆప్యాయంగా మాట్లాడుతూ వారి సమస్యలు వింటూ ప్రభుత్వం వచ్చిన వెంటనే పరిష్కరిస్తామని హామీఇచ్చారు. అనంతరం టీడీపీ మేనిఫెస్టో కరపత్రాలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో మండల టీడీపీ కన్వీనర్ బోరెడ్డి వెంకట రమణరెడ్డి,మండల టీడీపి నాయకులు పాపినేని రాంబాబు,తాహర్ హుస్సేన్,కారపురెడ్డి సంజీవరెడ్డి, అందే శ్రీనివాసులు, ఆవుల వెంకట సుబ్బారెడ్డి(అన్నా టీడీపి)గంగిరెడ్డి బాస్కర్ రెడ్డి,శెట్టి నాగరాజు, మంచాల కొనిరెడ్డి,హుస్సేన్ షా, రాఘవేంద్ర తదితరులు పాల్గొన్నారు.

# తగ్గిన కె.పి ఉల్లి గడ్డల ధర

### సిండికేట్ అయిన వ్యాపారస్తులు – 4వేల నుంచి 15 వందలకు – ఆందోళనలో రైతన్నలు



పొలంలో నిల్వ ఉన్న ఉల్లిగడ్డలు

**దువ్వూరు,మేజర్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో వై యస్ ఆర్ కడప, నంద్యాల,ప్రకాశం జిల్లాలో కొన్ని ప్రాంతాలలో మాత్రమే పండించే కేపీ ఉల్లి( కృష్ణాపురం ఉల్లిగడ్డలు) ధర వ్యాపారస్తులు ఒకేసారి తగ్గించడంతో ఆందోళన చెందుతున్న రైతులు. రాష్ట్రంలో కెపి ఉల్లిగడ్డలు పండించే రైతులు ఆందోళన చెందుతున్నారు.గత 15 రోజుల క్రితం4 వేల రూపాయలు ఉండగా గత 5 రోజుల నుంచి వ్యాపారస్తులు సిండికేట్ గా ఏర్పడి మార్కెట్లో రేటును 15 వందల రూపాయలకు తగ్గించారు. దీంతో రైతన్నలు దిక్కు తోచక ఆందోళన చెందుతున్నారు. కే.పీ ఉల్లిగడ్డలను వై యస్ అర్ కడప జిల్లాలోని మైదుకూరు, దువ్వూరు, చాపాడు ,కాజీపేట, పోరుమామిళ్ల ,కలసపాడు, బి కోడూరు, బ్రహ్మంగారిమఠం ప్రాంతాలలో పంటను సాగు చేస్తారు. అలాగే ప్రకాశం జిల్లాలోని కొమరోలు, గిద్దలూరు, మండలాలలో కె.పి ఉల్లి పంటను సాగు చేస్తారు.నంద్యాల జిల్లాలోని చాగలమర్రి ,ఆళ్లగడ్డ, రుద్రవరం ప్రాంతాలలో ఈ పంటను సాగుచేస్తారు. అయితే కె.పి. ఉల్లిగడ్డలు మనదేశంలో తినడానికి ఉపయోగించరు, ఇతర దేశాలలో ఔషధాలకు ఉపయోగిస్తుండటంతో వీటికి అక్కడ చాలా డిమాండ్ ఉన్నది. సింగపూర్, మలేషియా ,హాంకాంగ్, థాయిలాండ్ వంటి దేశాలలో కే.పీ ఉల్లిగడ్డలకు మంచి డిమాండ్ ఉంది. ఆంధ్రప్రదేశ్ తర్వాత కర్ణాటక రాష్ట్రంలో కొన్ని ప్రాంతాలలో ఈ పంటను సాగు చేస్తారు. అక్కడ రోజ్ గడ్డలని వారు పిలుస్తుంటారు. కే.పీ ఉల్లిగడ్డలు మైదుకూరు నుంచి చెన్నైకి లారీలలో తరలించి అక్కడ నుంచి బుట్టలలో గ్రేడింగ్ చేసి స్టీమర్ల ద్వారా ఇతర దేశాలకు ఎగుమతులు అవుతుంటాయి.ఈ ఉల్లిపాయలకు ఇతర దేశాల్లో మంచి డిమాండ్ ఉండడంతో ఇక్కడ డిసెంబర్, జనవరి నెలల్లో మంచి రేటు7 వేలు వరకు పలికింది. మైదుకూరు ప్రాంతంలోని వ్యాపారస్తులు గ్రూప్ గా ఏర్పడి అందరూ ( సిండికేట్ గా) మాట్లాడుకుని ఒకేసారి జనవరి 15వ తేదీ తర్వాత నెలలో 4 వేల రూపాయలకు ధరను తగ్గించారు. గత ఐదు రోజుల నుంచి 1500 రూపాయలకు క్వింటా కెపి ఉల్లిగడ్డలు అడుగుతున్నారని రైతన్నలు బాధ పడుతూ చెబుతున్నారు. అయితే ఈ ఉల్లిగడ్డలు ఎగుమతి చేసినందువల కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాలకు కమిషన్ ద్వారా మంచి ఆదాయం వస్తుంది. కానీ కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాలు పట్టించుకున్న పాపాన పోలేదు. గతంలో కొన్ని దపాలు మార్కెట్ ఏర్పాటు చేశారు. అయితే గత రెండు రోజుల క్రితం రేటు ఎక్కువ ఉండడంతో రైతులు కూడా మార్కెట్ యార్డ్ కావాలని దృష్టి పెట్టలేదు, రైతులు కూడా మార్కెట్ కావాలని డిమాండ్ చేయలేదు. అయితే వ్యాపారస్తులంతా సిండికేట్ గా ఏర్పడి ఒకేసారి రేటు తగ్గించడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. దువ్వూరు మండలంలోని నీలాపురం, దాసరి పల్లె, బాలయపల్లె, మదిరేపల్లె, చిన్న సింగన పల్లె, మూడిండ్ల పల్లె, తదితర గ్రామాలలో ఇంకా రైతుల పొలాల్లో పంట ఉంది. అలాగే ప్రస్తుతము 1500 నుంచి 2000 వరకు కొనుగోలు చేస్తున్నట్లు రైతులు చెబుతున్నారు. ఏది ఏమైనా కృష్ణాపురం ఉల్లిగడ్డలు రైతులను కొద్ది రోజులు నవ్వుతూ, మరికొద్ది రోజులు ఏడిపిస్తూ ధరలు ఉంటాయని రైతులు చెబుతున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం దృష్టి ఉంచి కెపి ఉల్లిగడ్డలకు మార్కెట్ ద్వారా గాని నా ద్వారా గాని 100 కేజీలు 5 వేల రూపాయలతో కొనుగోలు చేయాలని రైతులు కోరుతున్నారు.



కె.పి.ఉల్లిగడ్డలు కోస్తున్న కూలీలు

## ప్రశ్నిస్తే పగులగొడతారా : బిజెపి జిల్లా అధ్యక్షుడు శశిభూషణ్ రెడ్డి



**వేంపల్లె మేజర్ న్యూస్:** ప్రభుత్వ వైఫల్యాలు, ప్రజా సమస్యలపై ప్రశ్నిస్తే, కోర్టులో ఉన్న వాటిని కూడా పగులగొడతారా! అని బిజెపి జిల్లా అధ్యక్షుడు శశిభూషణ్ రెడ్డి ఆశ్చర్యం వ్యక్తం చేశారు. శనివారం స్థానిక బిజెపి నేతలతో కలిసి ఆర్టీసీ ప్రాంగణంలోని దుకాణల రేకులషెడ్డు, గోడలను పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఆర్టీసీ ఆధీనంలో ఉన్న దుకాణానికి సంబంధించి రేకులషెడ్డు, గోడలను ఎలాంటి నోటీసులు ఇవ్వకుండా అర్ధాంతరంగా పగులగొట్టడం ఎంత వరకు సమంజసమని ప్రశ్నించారు. 2024 సెప్టెంబర్ వరకు గడువున్నా అధికారపార్టీ మెప్పు కోసం ఈ పని చేశారని అధికారులపై ఆయన మండిపడ్డారు. దీంతో తమ పార్టీ నేత గాలి హరిప్రసాద్ కు దాదాపు రూ.2 లక్షల మేర నష్టం వాటిల్లిందని చెప్పారు. దీనికి ఎవరూ బాధ్యత వహిస్తారో చెప్పాలని అధికారులను ప్రశ్నించారు. అలాగే అధికార వైకాపా పార్టీకి చెందిన నాయకుల అనేక అక్రమణలు ఉన్నాయని వాటిపై కూడా ఇదేతరహా చర్యలు తీసుకోగలరా అంటూ నిలదీశారు. కోర్టులో ఉన్న వాటికే రక్షణ లేకుంటే ఇక సామాన్యుల పరిస్థితి ఏమిటని విచారం వ్యక్తం చేశారు.ఈకార్యక్రమంలోబిజెపి జిల్లా ఉపాధ్యక్షురాలు పి.సుష్మా, బిజెపినేత గాలిహరిప్రసాద్, చంద్ర, కిరణ్ కుమార్ రెడ్డి, అంజీ, చరణ్, రంజీత్, హరి, కిషన్ తదితరులు పాల్గొన్నారు.

## మదనపల్లి రూరల్ సర్కిల్ సిఐగా సద్గురుడు



**మదనపల్లి మేజర్‌న్యూస్ :** మదనపల్లి రూరల్ సర్కిల్ సిఐగా సద్గురుడు శనివారం సాయంత్రం బాధ్యతలు స్వీకరించారు. గతంలో రూరల్ సర్కిల్ సిఐగా పనిచేస్తున్న శివాంజనేయులు బదిలీపై కర్నూలుకు వెళ్లారు. ఆయన స్థానంలో అనంతపురం జిల్లా, నమ్ముల పూలకుంటలో ఎస్సైగా పనిచేస్తున్న యు. సద్గురుడు సీఐ ప్రమోషన్ పై మదనపల్లి రూరల్ సర్కిల్ కు వచ్చారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ.. ప్రజల సమస్యల పరిష్కరించడమే తన ముందున్న ధ్యేయమన్నారు.. అలాగే నేరాల నియంత్రణకు సిబ్బంది సహకారంతో కలిసి పని చేస్తానన్నారు.. ప్రజలు సమస్యలు ఏవైనా ఉంటే తనను నేరుగా సంప్రదించాలని విజ్ఞప్తి చేశారు.

## స్వామి వివేకానందుని ఉద్యమ స్ఫూర్తి భావాలు విద్యార్థులలో అనుదినం పెంపొందించాలి

**కలసపాడు మేజర్‌న్యూస్ :** కలసపాడు మండలంలోని సెయింట్ ఆంటోనీస్ ఇంగ్లీష్ మీడియం ఉన్నత పాఠశాలలో ఎఫ్ సి ఎన్ సంస్థ వ్యవస్థాపకులైన డాక్టర్ గీతా తామస్ రెడ్డి పర్యవేక్షణలో కలసపాడు ప్రాజెక్టు ఎఫ్సీఎన్ ప్రతినిధులైన. కే.శ్రీకాంత్ రెడ్డి ఆధ్వర్యంలో పాఠశాలలోని కరస్పాండెంట్ చిత్త రాజశేఖర్ రెడ్డి సహకారంతో ప్రిన్సిపల్ చిత్త ప్రభావతి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఇంగ్లీష్ మీడియం పాఠశాల, ప్రశాంతతకి ఆనందానికి, అనురాగానికి ,నిలయం అని స్వామి వివేకానంద ఉద్యమ స్ఫూర్తి భావాల ను విద్యార్థులలో అనుదినం పెంపొందింప చేయాలని, సెయింట్ ఆంటోనీస్ ఇంగ్లీష్ మీడియం ఉన్నత పాఠశాల ప్రిన్సిపల్ చిత్తా ప్రభావతి తెలిపారు. శనివారం మండలంలోని స్థానిక ఇంగ్లీష్ మీడియం ఉన్నత పాఠశాలలో విద్యార్థినీ విద్యార్థులకు స్వామి వివేకానంద జీవితం గురించి తెలుసు కోవాలని, ఆయన జీవిత చరిత్ర పుస్తకాలను అందరికీ పంపిణీ చేశారు . అనంతరం పాఠశాల ప్రిన్సిపల్ చిత్త ప్రభావతి మాట్లాడుతూ, అందరికీ స్ఫూర్తి దాయకమైన స్వామి వివేకానంద జీవితం యువతరానికి ఎంతో ఆసక్తి కలిగించే విధంగా, అందరికీ అర్థమయ్యే సులభ సరళ పద్ధతిలో స్వామీజీ ప్రబోధాలతో కూడుకున్నదని తెలిపారు. ఈ ప్రబోధాలు యువతకు నిత్య స్ఫూర్తి, ప్రేరణ కలిగిస్తూ తోటి జనులకు ముఖ్యంగా పేదలు, వ్యాధి పీడితులకు, నిస్వార్థంగా సేవలందిస్తూ, తమ నైతిక ఆధ్యాత్మిక జీవితానికి అర్థము సార్ధకత చేకూర్చటానికి ఇది ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు.ఈకార్యక్రమంలోఎఫ్‌సిఎన్ ప్రతి నిధులుశ్రీకాంత్‌రెడ్డి,విద్యార్థినివిద్యార్థులు పాల్గొన్నారు..




## అన్నమయ్య జిల్లాకు అరుదైన అవార్డు

### అవార్డుగ్రహిత రేపన సుధాకర్




**సుండుపల్లె మేజర్‌న్యూస్ :** అన్నమయ్య జిల్లా సుండుపల్లి మండలంలోని మాధురి పాఠశాల కరస్పాండెంట్ రేపన సుధాకర్ కు అరుదైన డాక్టర్ ఆఫ్ ఎడ్యుకేషన్ అవార్డు దక్కినది. శనివారం పాండిచ్చేరిలోని హెూటల్ సెన్బాగ్ నందు జరిగిన దక్షిణ భారత దేశంలో క్రిస్టియన్ యూనివర్సిటీ ఫర్ ఫారెన్ స్టడీస్ ద్వారా ఈ అవార్డు అందించబడినది పాఠశాల కరస్పాండెంట్ సామాజిక రంగ అభివృద్ధికి గొప్ప సామాజిక సహకారం మరియు నాయకత్వ లక్షణాలు ఆధారంగా విద్యారంగంలో అద్భుతమైన సేవలు చేయడం వల్ల ఈ అవార్డు ఇవ్వడం జరిగింది. ఈ అవార్డు దక్కినందుకు పాఠశాల సిబ్బంది మరీయు విద్యార్థులు తల్లిదండ్రులు చాలా సంతోషించారు ఇటువంటి అరుదైన అవార్డులు మాధురి విద్యాసంస్థ పొందాలని ఆశిస్తున్నారు.

## ఆడుదాం...ఆంధ్ర రాష్టస్థాయి పోటీలకు మదనపల్లె విద్యార్థుల ఎంపిక

### – అభినందించిన జ్ఞానాంబిక కరస్పాండెంట్ ఆర్.గురుప్రసాద్




**మదనపల్లె,మేజర్‌న్యూస్ :** అన్నమయ్య జిల్లా కేంద్రమైన రాయచోటిలో నిర్వహించిన జిల్లాస్థాయి ఆడుదాం..ఆంధ్ర క్రికెట్,కబడ్డీ బాలికల విభాగంలో మదనపల్లి విద్యార్థులు ప్రథమ స్థానాల్లో నిలిచి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారు.శుక్రవారం రాయచోటిలో నిర్వహించిన బాలికల విభాగం క్రికెట్ పోటీల్లో రైల్వే కోడూరు జట్టుపై పది వికెట్ల తేడాతో మదనపల్లి జట్టు విజయం సాధించింది.అలాగే కబడ్డీ క్రీడలో ఐదు పాయింట్లు తేడాతో మదనపల్లి జట్టు గెలుపొంది ప్రథమ స్థానంలో నిలిచి ట్రోఫీలను కైవసం చేసుకుంది.మదనపల్లి రామారావు కాలనీ,ఎస్బిఐ కాలనీ సచివాలయం జట్టు తరఫున స్థానిక జ్ఞానాంబిక డిగ్రీ కళాశాల విద్యార్థులు ఈ పోటీల్లో పాల్గొని తమ సత్తా చాటారు.వీరిని కళాశాల కరస్పాండెంట్ ఆర్.గురు ప్రసాద్, ప్రిన్సిపాల్ రమాదేవి,శరత్ నాయక్,జగదీష్ అభినందించారు.

## గ్రామీణ బ్యాంక్ బ్రాంచ్ మేనేజర్ సేవలు అభినందనియం

**లక్కిరెడ్డిపల్లి మేజర్‌న్యూస్ :** ఆంధ్ర బ్యాంకు మేనేజర్ వెంకటేశ్ సేవలు అభినందనీయమని మానవతా కేంద్ర కమిటీ డైరెక్టర్. వై.ప్రసాద్ యాదవ్, ఏ.స్ బాలసుబ్రమణ్యాంలు పేర్కొన్నారు.శనివారం స్థానిక ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంకులో పనిచేస్తున్న మేనేజర్ వెంకటేశు నెల్లూరు చీఫ్ మేనేజర్గా బదిలీపై వెళ్తున్న సందర్భంగా ఆయనకు ఘన సన్మానం నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూలక్కీరెడ్డిపల్లి గ్రామీణ బ్యాంక్ మేనేజర్ ఇక్కడ చేరినప్పటినుండి బ్యాంక్ అభివృద్ధికి చాలా కృషి చేసారని ప్రజలకు అందు బాటులో ఉండి మంచి సేవలు అందించారాని ఖాతాదారులకు రైతు రుణాలు, గోల్డ్ రుణాలు ఎన్నో అందించి బ్యాంకిని అభివృద్ధి బాటలో నడిపించారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఫీల్డ్ ఆఫీసర్ చంద్రమౌళి, క్యాషియర్ దేవానంద్, సిబ్బంది సాయి రెడ్డి, మానవతా జిల్లా కార్యదర్శి ఏ.శివయ్య, జోనల్ కన్వీనర్,ఇ.వి కృష్ణ చైతన్యరెడ్డి,జిల్లా సభ్యులు రామాంజనేయులు, అధ్యక్షులు రమణారావు,కోశాధికారి పి.రవి కుమార్, విశ్వ భారతి హై స్కూల్ ప్రధానోపాధ్యాయుడు రఘునాథరాజు రవి గంగరాజు దొరబాబు బాషా ఏలియావెంకటరమణ,ధను,బ్యాంక్ సిబ్బంది దేవేంద్ర, సాయి పాల్గొన్నారు..



# హౌసింగ్ రిజిస్ట్రేషన్‌ల ప్రక్రియను వేగవంతం చేయండి

### కడప ఆర్డీఓ మధుసూదన్



**సిద్దవటం మేజర్‌న్యూస్ :** జగనన్న లే అవుట్ కాలనీలకు సంభందించిన హౌసింగ్ రిజిస్ట్రేషన్ ల ప్రక్రియను వేగవంతం చేయాలని కడప ఆర్డీఓ మధుసూదన్ మండల అధికారులకు సూచించారు. సిద్దవటం మండలంలోని పెద్దపల్లి సచివాలయాన్ని శనివారం ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మండలంలోని పెద్దపల్లి, సిద్దవటం సచివాలయాల్లో 66 హౌసింగ్ రిజిస్ట్రేషన్ లు జరగడంతో ఆయన సంతృప్తి వ్యక్తం చేశారు. మండలంలో 10 సచివాలయాలు ఉండగా ఒక్కో సచివాలయానికి రోజుకు 50 లక్ష్యంగా హౌసింగ్ రిజిస్ట్రేషన్ లు చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ మురాషావలి, పంచాయతీ కార్యదర్శి ప్రసాద్ రెడ్డి, వీఆర్వో నాని, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# సిసి రోడ్ల పనులలో నాణ్యత ప్రమాణాలు పాటించాలి

### మున్సిపల్ ఇంచార్జ్ వైయస్ మనోహర్ రెడ్డి



**పులివెందుల రూరల్ మేజర్‌న్యూస్ :** పులివెందుల మున్సిపాలిటీ పరిధిలోని వెంకటాపురం గ్రామం నందు అభివృద్ధి పనులలో భాగంగా నూతనంగా నిర్మిస్తున్న సి సి రోడ్ పనులను మునిసిపల్ ఇంఛార్జి వైఎస్ మనోహర్ రెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా వైయస్ మనోహర్ రెడ్డి మాట్లాడుతూ సిసి రోడ్ల నిర్మాణ పనులలో నాణ్యత ప్రమాణాలు పాటించి త్వరితగతిన పూర్తి చేయాలని కాంట్రాక్టర్లు లాభాపేక్షతోకాకుండా సేవా భవంతో మన్నికగా ఉండేలా పనిచేయాలని సూచనలు సలహాలు అందించారు. ఈ కార్యక్రమంలోమునిసిపల్ కమిషనర్ రమణా రెడ్డి,రాష్ట్ర డైరెక్టర్ హాల్ గంగాధర్ రెడ్డి, జేసియస్ ఇంఛార్జి పార్నపల్లి కిషోర్, కో ఆప్షన్ చంద్రమౌళి, అసిస్టెంట్ ఇంజినీర్ పవన్ కుమార్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

# సివిల్ సప్లర్స్ శాఖ ఆధ్వర్యంలో జొన్నల సేకరణ కొనుగోలు

**బద్వేల్ మేజర్ న్యూస్** : వైఎస్సార్ జిల్లా జాయింట్ కలెక్టర్ ఆదేశాల మేరకు ,3.2.24 తేదీ శనివారం నాడు బద్వేల్ వ్యవసాయ డివిజన్ పరిధిలోని బద్వేల్ మండలం కొంగలవీడు గ్రామములో జొన్నల సేకరణ(కోనుగోలు) సివిల్ సప్లైస్ శాఖ (పౌర సరఫరాల శాఖ) ద్వారా క్వింటాల్ రూ.3180 మద్దతు ధరతో కొనుగోలు చేయడం జరిగింది. బయటి మార్కెట్ లో రూ.2300 మాత్రమె ఉంది.ఈ లెక్కన రైతుకు రూ.900/- క్వింటాలుకు అదనపు ప్రయోజనము కలుగు తుంది.అలాగే గోనె సంచులు,కూలీ ఖర్చులు, రవాణా చార్జీలు ప్రభుత్వమే భరిస్తుంది..ఈ సేకరించిన జొన్నలను ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా రేషన్ కార్డు కలిగిన కుటుంబాలకు కిలో నుండి మూడు కిలోలవరకు ఉచితంగా పంపిణీ చేయడం జరుగుతుంది.ఈ కార్యక్రమ ము లో సివిల్ సప్లైస్ డిప్యూటీ తహసిల్దర్ జి శివశంకర్, రైతు భరోసా కేంద్ర వ్యవసాయ సహాయకులు రెడ్డి భాష, రైతులు బైరెడ్డి చంద్రసేన రెడ్డి ,అన్నం సుబ్బారెడ్డి,కాకర్ల రోసిరెడ్డి తదితర రైతులు . ఎం నాగరాజ సహాయ వ్యవసాయ సంచాలకులు బద్వేల్ పాల్గొన్నారు



# పార్టీ కోసం కృషి చేస్తున్న తన వైపే అధిష్టానం మొగ్గు చూపే అవకాశం



**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్:** పార్టీ కోసం కృషి చేస్తున్నతనవైపేఅధిష్టానం మొగ్గు చూపే అవకాశం ఉందని టిడిపి కడప పార్లమెంటరీ అధ్యక్షుడు, ప్రొద్దుటూరు మాజీ ఎమ్మెల్యే మల్లెల లింగారెడ్డి తెలిపారు. శనివారం స్థానిక వైఎంఆర్ కాలనీలోని ఆయన నివాసంలో విలేఖరుల సమావేశంలో మాట్లాడుతూ జిల్లా అధ్యక్షుడిగా, సీనియర్ నేతగా పార్టీకి ఎంతో కృషి చేసిన తనకు తప్ప టికెట్ అడిగే అర్హత, పొందే అర్హత ఎవరికి లేదన్నారు. జిల్లా అధ్యక్షుడిగా, సీనియర్ నేతగా తాను పార్టీకి ఎంతో కృషి చేశానని, కావున అధిష్టానం తనకే టిడిపి ప్రొద్దుటూరు టికెట్ ఇచ్చే అవకాశాలు వున్నాయని స్పష్టం చేశారు. ప్రొద్దుటూరు తెలుగుదేశం పార్టీలో బహు నాయకత్వం వున్నందు వలన టికెట్ ఇంకా ఎవరికి స్పష్టం చేయలేదని, కానీ ఎమ్మెల్యే అభ్యర్థిని తానేనంటూ వివరించారు. ప్రొద్దుటూరులో టిడిపి అభ్యర్థి తానేనంటూ ఇంచార్జి ప్రవీణ్ కుమార్ రెడ్డి వాల్ పోస్టర్లు వేయడం సరైన చర్య కాదని, ఎవరికి వారు పోస్టర్లు వేసుకుంటూ పోతుంటే క్రమశిక్షణ కలిగిన తెలుగుదేశం పార్టీలో ఉంటూ ఇలాంటి చర్యలకు పాల్పడితే క్రమశిక్షణ రాహిత్యం కిందికి వస్తుందని హెచ్చరించారు. ప్రవీణ్ కుమార్ రెడ్డి కి ఇంకా పార్టీ టికెట్ కన్ఫర్మ్ చేయలేదని, గోడపత్రికలు కూడా ఆయన వ్యక్తిగతంగా వేసుకున్నవేనని తెలిపారు. ఇలా పోస్టర్లు వేయడం వలన ప్రజలు, కార్యకార్తలు అయోమయంకు గురయ్యే పరిస్థితి ఉందనిఅన్నారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు గుర్రప్ప నాయుడు, సిద్దయ్య పాల్గొన్నారు.

# నారాయణ కాలేజీ విద్యార్థులకు ట్రాఫిక్‌పై అవగాహన కార్యక్రమం

### – ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ సురేష్ రెడ్డి



**పులివెందుల మేజర్ న్యూస్ :** 35వ జాతీయ రోడ్డు భద్రతా వారోత్సవాల్లో భాగంగా శనివారం పులివెందుల టౌన్, నారాయణ జూనియర్ కాలేజి లోని విద్యార్థులను సమావేశపరిచి వారికి ట్రాఫిక్ పై పాటించవలసిన నియమ నిబంధనల గూర్చి ఉన్నతాధికారుల ఆదేశాల మేరకుపులివెందుల ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ సురేష్ రెడ్డి అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ విద్యార్థినిలతో ముఖాముఖిగా మాట్లాడుతూబైకు రైడర్లు హెల్మెంట్ ధరించక పోవడమువలన మరియు కారు డ్రైవర్లు షీట్ బెల్ట్ పెట్టుకోక పోవడమువల్ల రోడ్డు ప్రమాదాలలో ఎక్కువ శాతము ప్రజలు ప్రాణాలు కోల్పోతున్నారని గుర్తు చేస్తూ,దేశములో ప్రతిరోజు 28 మంది చొప్పున రోడ్డు ప్రమాదములో హెల్మెంట్ పెట్టక పోవడమువలనే ప్రాణాన్ని కోల్పోతు న్నారని ,కావున ప్రతిఒక బైకు రైడర్ హెల్మెంట్ మరియు వాహనదారులు సీట్ బెల్ట్ ధరించి ట్రాఫిక్ రూల్స్ పాటిస్తూ ప్రయాణిం చవలెనని కోరారు. త్రిబుల్ రైడింగ్, పరిమితికి మించి వాహనాలు నడుపుట, మధ్యము సేవించి వాహనాలు నడుపుట వంటి చట్ట వ్యతిరేక పనులకు దూరముగా ఉండవలెనని హితవు పలికారు.ప్రజలప్రాణభద్రతదృష్ట్యా వారిలో చైతన్య ము నింపుటకు ఈ అవగాహన కార్యక్రమాన్ని చేపట్టడమైనదనితెలిపారు.ఈకార్యక్రమంలో పోలీస్ సిబ్బంది నారాయణ జూనియర్ కాలేజ్ అధ్యాపక సిబ్బందివిద్యార్థినివిద్యార్థులు పాల్గొన్నారు

# ఆరోగ్య పరిరక్షణ మన చేతుల్లోనే ఉంది




**బద్వేల్ మేజర్ న్యూస్ :** బిజిముల వీరారెడ్డి డిగ్రీ కళాశాల జాతీయ సేవా పథకం 1వయూనిట్ తరపున దత్తత గ్రామమైన చిన్నకేశంపల్లెలో యూనిట్ సమన్వయకర్త డాక్టర్ . ఎమ్.దొరస్వామి నాయక్ ఆధ్వర్యంలో స్పెషల్ క్యాంపులో మూడవ రోజు గ్రామంలో అందరికీ ఆరోగ్యంలో భాగంగా" ఆరోగ్య పరిరక్షణ చైతన్య సదస్సు"ను నిర్వహిం చడం జరిగింది.పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉమాకాంత్, యు.టి.ఎఫ్ జిల్లా అధ్యక్షులు మాదన విజయ్ కుమార్ విద్యార్థులను ఉద్దేశించి మాట్లా డుతూ అందరూ సంపూర్ణ ఆరోగ్యాన్ని కలిగి ఉండా లంటే సమతుల ఆహారాన్ని తీసుకోవడంతో పాటు ఎప్పటికప్పుడు వ్యక్తిగత శుభ్రతని పాటిం చాలని,ఇంటి లోపల, ఇంటి బయట పరిశుభ్రతా కార్యక్రమాలు నిర్వహిం చుకోవాలని తెలిపారు. గ్రామంలో ఆరోగ్య శిబిరాన్ని ఏర్పాటు చేసి ప్రజ లకు ఉచితంగా షుగర్,బి.పి పరీక్షలు నిర్వహిం చడం జరిగింది. అవసరమైన వారికి మందులు పంపిణీ చేయడం జరిగింది. స్టాఫ్ నర్స్ సి.సుబ్బ నరసమ్మ చేతులను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా కడు క్కోవాలనితెలియజేశారు.విద్యార్థులకు నులిపు రుగుల మాత్రలను పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆశ కార్యకర్తలు కే.జయమ్మ , జి కుమారి, ఆంగ్ల భాష ఉపాధ్యా యులు వెంకట సుబ్బయ్య,కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె వెంకట సుబ్బారెడ్డితెలుగుఅధ్యాపకులు జి.శ్రీనివాసులు, సి.హెచ్.ఈశ్వరయ్య ,ఇ.మహేశ్, జి.ఈశ్వరయ్య ఇతర అధ్యాపక ,అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థిని, విద్యార్థులు,వాలంటీర్లు,గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



# భూపేష్ రెడ్డికి బ్రహ్మరథం పడుతున్న బుడగ జంగం కాలనీవాసులు

### భూపేష్ రెడ్డి ఆధ్వర్యంలో టిడిపిలో 30 కుటుంబాలు చేరిక



పార్టీలోకి ఆహ్వానిస్తున్న భూపేష్ రెడ్డి

**జమ్మలమడుగు మేజర్ న్యూస్ :** నియోజవర్గంలోని ప్రజల్లో రోజురోజుకు భూపేష్ రెడ్డి పై ఆదరణ పెరుగుతుందిఆదరణచూసిపట్టణంలోని నాగలకట్ట వీధిలోని బుడగ జంగం కాలనీలో 30 కుటుం బాలు భూపేష్ రెడ్డి ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీలో చేరారు శనివారం జమ్మలమడుగు మున్సిపాలిటీ పరిధిలోని 6వ వార్డు నాగలకట్టలోని బుడగ జంగం కాలనీలో 30 కుటుంబాలకు తెలుగుదేశం పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన జమ్మలమడుగు తెలుగు దేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి భూపేష్ సుబ్బ రామిరెడ్డి . పార్టీలో చేరిన వారు నల్లప్ప, రాజ శేఖర్, వెంకట రాముడు, గంపయ్య, శంకరయ్య, రాముడు, నారా యణ, రమేష్, జాను, బాల రంగయ్య, శివయ్య, శీనప్ప, గంగరాజు, సంజీవ, శ్రీరాములు, ప్రదీప్, మహేంద్ర, విజయ్, నాగ లక్ష్మమ్మ, నాగమ్మ, నల్లమ్మ, అంజనమ్మ, సుంకన్న, రాము, గంగన్న, ప్రసాద్, నరసింహ, రంగమ్మ,వరాలమ్మ,పద్మావతి, తదితర కుటుంబాల వారు పార్టీలో చేరినారు. ఈ సందర్భంగా భూపేష్ రెడ్డిమాట్లాడుతూ పార్టీలో చేరిన వారికి సముచిత స్థానం కల్పిస్తానన్నారు. పార్టీలో చేరిన వారు సైనికులు లాగా పనిచేసి రానున్న ఎన్నికలలో సైకిల్ గుర్తుకు ఓటు వేసి, వేయించిచంద్రబాబు నాయుడు ని ముఖ్యమంత్రిగా నన్ను ఎమ్మెల్యేగా గెలిపించాలని కోరారు.ఈ కార్యక్రమంలోరాష్ట్ర కార్యదర్శి రమణారెడ్డి,దేవగుడి యూత్, ముర్రా బ్రదర్స్, హనుమంత రెడ్డి, చెన్నయ్య,తెలుగుదేశంపార్టీ నాయకులు కార్యకర్తలు దేవగుడి కుటుంబ అభిమానులు పాల్గొన్నారు.



టిడిపిలో చేరిన వారితో కలిసిన భూపేష్ రెడ్డి

# ముఖ్యమంత్రి సహాయనిధి పేద ప్రజలకు వరం లాంటిది



### జిల్లా పరిషత్ చైర్మన్ ఆకేపాటి అమర్‌నాథ్ రెడ్డి

**రాజంపేట ప్రతినిధి మేజర్ న్యూస్ :** ముఖ్యమంత్రి సహాయ నిధి పేద ప్రజలకు వరం లాంటిదని జిల్లా పరిషత్ చైర్మన్ ఆకేపాటి అమర్ నాథ్ రెడ్డి అన్నారు ఈరోజు ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి దాదాపు 5 లక్షల 40 వేల విలువైన చెక్కులు సంబంధిత బాధితులకు అంద జేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పేద ప్రజ లకు తోడుగా ఉంటున్నారని ఆరోగ్య శ్రీ వర్తిం చని వారికి ముఖ్యమంత్రి సహాయ నిధి ఇవ్వడం జరుగుతుందని ఆయన అన్నారు.. వైయస్సార్ కడప జిల్లా సిద్ధవటం మండలం ఉప్పరపల్లి గ్రామానికి చెందిన నూకాల వెంకటసుబ్బయ్య 2,00,000 రూపాయలు అన్నమయ్య జిల్లా రాజంపేట మం డలం తాళ్లపాక గ్రామానికి చెందిన సూరపరాజు సుబ్బరాజు 1,00,000రూప పెనగలూరు మం డలం చక్రం పేట గ్రామానికి చెందిన కల్లూరు వెం కటసుబ్బారెడ్డి 75,000 రూపాయలు రాజంపేట పట్టణం మన్నూరు గ్రామానికి చెందిన పిడుగు మంజుల 50,000 రూపాయలు మందపల్లి గ్రామ పంచా యతీ వడ్డేపల్లి అరుంధతి వాడకు చెందిన మం దపల్లి ప్రసాద్ 50,000రూపాయలు. వైయస్సార్ కడప జిల్లా ఒంటిమిట్ట మండలం మాధవరం కొండ మాచపల్లి గ్రామానికి చెందిన మామిళ్ల యానా దయ్య గవరలక్ష్మి 40,000 రూపాయలు అన్న మయ్య జిల్లా రాజంపేట మం డలం ఆకేపాడు గ్రామపంచాయతీ కట్టకిందపల్లి గ్రామానికి చెందిన ముమ్మడి ఆంజనేయులు రెడ్డి 30,000రూపా యలు బాధితులకు చెక్కులు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమం లో వై సి పి నాయకులు పాల్గొన్నారు.

# పర్యావరణ పరిరక్షణ కోసం మొక్కలు నాటాలి

### ప్రిన్సిపల్ డాక్టర్ వి.సలీం భాష,ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ జి. విజయలక్ష్మి




చెన్నూరు మేజర్ న్యూస్: పర్యావరణ రక్షణ కోసం ప్రతిఒక్కరూ మొక్కలు నాటాలని ప్రిన్సిపల్ డాక్టర్ వి.సలీం భాష,ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ జి. విజయలక్ష్మిలు అన్నారు. శనివారం కోటిరెడ్డి ప్రభుత్వ మహిళా కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ వన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న స్పెషల్ క్యాంపులో భాగంగా మూడవరోజు రామనపల్లి గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణంలో గుంతలు తవ్వి మొక్కలు నాటి నీళ్ళు పోశారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ తమ కళాశాల విద్యార్థులు విద్యతో పాటు సమాజ సేవలో భాగ స్వాములు కావడం చాలా సంతోషకరమ న్నారు. పర్యావరణ పరిరక్షణకు మొక్కలు చాలా అవసర మని కావున ప్రతి ఒక్కరూ మొక్కలు నాటడం తమ కర్తవ్యంగాభావించిపరిసర ప్రాంతాలలో ఒక్కొక్కరు ఒక్కొక్కమొక్క నాటునట్లయితే పర్యావరణ పరిరక్షణ కోసం, మానవ మనుగడ కోసం నిరంతరము కృషి చేసిన వారవుతారని చెట్లు లేకపోతే భూమి మీద జీవరాశుల యొక్క మనుగడ ప్రశ్నార్థకమవు తుందని మనుషులకు కావలసిన ఆక్సిజన్ లభించడానికి భూమి మీద మొక్కలను విరివిగా పెంచవలసినఅవసరంఉందన్నారు. ఈ కార్యక్ర మంలోఅర్థశాస్త్రఅధ్యాపకులుగురుమోహన్ రెడ్డి, జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల ఉపాధ్యా యులు, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ స్పెషల్ ఆఫీసర్ శివశంకర్ రెడ్డి,సుధాకర్, వాలంటీర్లు పాల్గొన్నారు.

# క్రైస్తవ హక్కుల ఆత్మీయ అవగాహన సదస్సుకు విచ్చేయండి



### – షమీం అస్లాంను ఆహ్వానించిన బోనాసి జాన్ బాబు

**మదనపల్లె,మేజర్ న్యూస్ :** క్రైస్తవ హక్కుల ఆత్మీయ అవగాహన సదస్సుకు ఏపిఎండిసి చైర్ పర్సన్ షమిమ్ అస్లాంను ఆహ్వానించడం జరిగిందని వైయస్సార్సీపి క్రైస్తవ విభాగం అన్నమయ్య జిల్లా అధ్యక్షులు బోనాసి జాన్‌బాబు తెలిపారు. శనివారం స్థానిక ఎన్.వి.అర్ లేఅవుట్ నందు ఏపిఎండిసి చైర్ పర్సన్ షమిమ్ అస్లాం స్వగృహంలో బోనాసి జాన్ బాబు ఆధ్వర్యంలో పాస్టర్లతో కలసి శాలువ, పుష్పగుచ్చంతో సన్మానించారు. అలాగే రెండవ పర్యాయం ఏపిఎండిసి చైర్ పర్సనుగా షమిమ్ అస్లాం బాధ్యతలు చేపట్టనున్న నేపథ్యంలో భవిష్యత్తులో ప్రజల ఆదరాభిమానాలతో మరిన్ని ఉన్నత పదవులు అలంకరించాలని కోరుతూ ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ సందర్భంగా జాన్‌బాబు మాట్లాడుతూ క్రైస్తవ హక్కుల ఆత్మీయ అవగాహన సదస్సుకు ఏపీఎండిసి చైర్పర్సన్ షమీం అస్లాంను ముఖ్య అతిథిగా ఆహ్వానించడం జరిగిందని వెల్లడించారు. అదేవిధంగారాజంపేట పార్లమెంట్ సభ్యులు పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి ముఖ్య అతిథిగా క్రైస్తవ హక్కుల ఆత్మీయ అవగాహన సదస్సులో పాల్గొననున్నారని అలాగే ఎపి మైనార్టీ కమిషన్ చైర్మన్ డాక్టర్ ఇక్బాల్ అహ్మద్ ను మదనపల్లి నియోజకవర్గ వైఎస్ఆర్సిపి సమన్వ యకర్త నిస్సార్ అహ్మద్‌ను ఈ సదస్సుకు ఆహ్వానించడం జరిగిందన్నారు. కాగా క్రైస్తవులకు స్మశాన వాటిక స్థలం ఏర్పాటుకు సహకరించాలని ఆమె దృష్టికి తీసుకువచ్చారు. దీనిపై ఆమె స్పం దిస్తూ ఎంపీ దృష్టికి సమస్యను తీసుకువెళ్లి పరిష్కా రమయ్యేవిధంగా కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పాస్టర్లు జలద ప్రసాద రావు, బోయాజ్,జీవ రత్నం,సామోల్,దేవ మణి,బాబు యోహాన్,అలీసమ్మ,రేచల్,పద్మలతోపాటు జిల్లా క్రైస్తవ విభాగం సభ్యులు పాల్గొన్నారు.

# బీసీల అభివృద్ధికి పాటుపడిన ఏకైక పార్టీ తెలుగుదేశం

### – టిడిపి రాజంపేట పార్లమెంట్ బీసీ సెల్ అధ్యక్షులు పి.సురేంద్ర యాదవ్



**కలకడ,మేజర్ న్యూస్ :** ఏపీలో బీసీల పార్టీ ఏదైనా ఉందంటే అది ఒక్క తెలుగుదేశం పార్టీనేనని టిడిపి రాజంపేట పార్లమెంట్ బీసీ అధ్యక్షులుపి.సురేంద్ర యాదవ్ పేర్కొన్నారు. పీలేరు నియోజకవర్గం, కలకడ మండలంలో శనివారం ఏర్పాటు చేసిన జయహో బీసీ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా సురేంద్ర యాదవ్ మాట్లాడుతూ నందమూరి తారక రామారావు పార్టీని స్థాపించినప్పటి నుంచి బీసీల అభివృద్ధికై పాటుపడుతూ నేడు చంద్రబాబు నాయుడు నాయకత్వంలో బీసీల అభివృద్ధికి పెద్దపీట వేయడం జరిగిందన్నారు. బడుగు, బలహీన,ఎస్సీ,ఎస్టీ మైనార్టీ కులాలకు ఎక్కువ శాతం రిజర్వేషన్ కల్పించిన ఘనత తెలుగుదేశం పార్టీదేనన్నారు. బీసీలు అంటే బ్యాక్వర్డ్ క్లాసెస్ కాదని బ్యాక్ బోన్ క్లాసెస్‌గా ఆయన అభివర్ణిం చారు. రాష్ట్ర చరిత్రలో ఎన్నోమార్గాలద్వారాబీసీల అభివృద్ధికై పాటుపడిన పార్టీ తెలుగుదేశం పార్టీనేనన్నారు. వివిధ కోటాల ద్వారా వివిధ పదవులు సైతం కట్టబెట్టి, బీసీలకు అత్యున్నత స్థానం కల్పించిన పార్టీ టిడిపి అన్నారు. ఆకాశంలో సగభాగం జనాభాలో సగభాగం బీసీ లేననికొనియాడారు. ఈ నాలుగన్నరేళ్ల వైకాపా పాలనలో దాడులు, దౌర్జన్యాలు, అరా చకాలు పెరిగిపోయా యన్నారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఓవైపు బీసీలపై దాడులు చేయిస్తూ,మరోవైపు కపట ప్రేమ చూపిస్తున్నారని విమర్శించారు. త్వరలో ఏపీలో జరగబోవు శాసనసభ ఎన్నికల్లో బీసీలంతా ఏకతాటిపై నడిచి తెలుగుదేశం పార్టీ గెలుపునకుకృషిచేయాలనిపిలుపునిచ్చారు. అదే విధంగాపీలేరునియోజకవర్గంలోశాసన సభ్యులుగా నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి,ముఖ్య మంత్రిగా చంద్రబాబు నాయుడుని గెలిపించు కుందామని పిలుపునిచ్చారు. బీసీకమిటీ సభ్యులు జనార్దన్ గౌడ్, గుత్తి కొండ త్యాగరాజు, జ్ఞానమూర్తి, అన గానిరెడ్డప్ప,కాంతరావు,కమల నాథం,లక్ష్మి ప్రసన్న, గుర్రం శివ, విశ్వ నాథ ,రవి యాదవ్, కరిముల్లా, షబ్బీర్, శ్రీని వాసులు రెడ్డి, టీడీపీ నాయకులు, కార్యకర్తలు,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి ఆధ్వర్యంలో పల్లెకు పోదాం కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు లక్ష్మీనారాయణ రెడ్డి



**మైదుకూరు మేజర్‌న్యూస్ :** భారతీయ జనతా పార్టీ బిజెపి మైదుకూరు భారతీయ జనతా పార్టీ రాష్ట్ర పిలుకు మేరకు పల్లెకు పోదాం అనే కార్యక్రమం నిర్ణయించడం జరిగింది. ఈ సందర్భంగా మైదుకూరు భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో పల్లెకు పోదామని ప్రోగ్రాం సదస్సుపై పలు విషయాల పట్ల కేంద్రం పథకాలు ప్రజలకు ఏ విధంగా ఉపయోగపడుతున్నాయో వారి వరకు చేరుతున్నాయో లేదో ప్రజలకు వివరించాలని విషయంపై భారతీయ జనతా పార్టీని బలపరచాలని రాబోయే ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీని మరింత బలపరచాలని తెలపడం జరిగింది. ఇందులో భాగంగా ముఖ్య అతిథిగా రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు లక్ష్మీనారాయణ రెడ్డి పల్లెకు పోదాం అనే కార్యక్రమానికి కడప జిల్లా ఇన్చార్జి భారతీయ జనతా పార్టీ మైదుక నియోజకవర్గం కన్వీనర్ మాచనూరు సుబ్బరాయుడు జిల్లా ఉపాధ్యక్షురాలు లక్ష్మి దేవమ్మ మైదుకూరు మండల అధ్యక్షుడు రామకృష్ణ రమణ శంకర్ కాజీపేట మండల అధ్యక్షుడు అజయ్ పార్టీ కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.

# పుత్తా నరసింహారెడ్డి గెలిపే లక్ష్యంగా పనిచేయాలి

### వల్లూరు మండల టిడిపి అధ్యక్షులు లేబాక నాగేశ్వర్ రెడ్డి



**వల్లూరు మేజర్‌న్యూస్ :** వల్లూరు మండల టిడిపి నాయకులు, కార్యకర్తలు, సోషల్ మీడియా వారితో కమలాపురం టిడిపి యువ నాయకుడు పుత్తా కృష్ణ చైతన్య రెడ్డి ఆదేశాల మేరకు స్థానిక టిడిపి కార్యాలయంలో సమావేశం నిర్వహించిన వల్లూరు మండల టిడిపి అధ్యక్షులు లేబాక నాగేశ్వర్ రెడ్డి, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని నాయకుడు ప్రతి కార్యకర్త అన్ని విభాగ సభ్యులు కష్టపడి పని చేయాలి పుత్తా నరసింహారెడ్డి గెలిపే లక్ష్యంగాఅన్నారు. రాష్ట్రంలోతెలుగుదేశంపార్టీరావాలి,కమలాపురం నియోజక వర్గంలో పుత్తా నరసింహారెడ్డి గెలవాలి అన్నారు, అందరం పనిచేసి ఆయన గెలుపు కోసం కృషి చేయాలన్నారు, ఈ కార్యక్రమంలో ప్రతాప్ రెడ్డి, క్లస్టర్ ఇంచార్జ్ శ్రీనివాసులు రెడ్డి, మండల తెలుగు యువత అధ్యక్షులు నాగ సుబ్బారెడ్డి,మండలకార్యనిర్వహకార్యదర్శిరామచంద్రారెడ్డి, దిగువపల్లి టిడిపి నాయకులు మదన్ మోహన్ రెడ్డి, కడప పార్లమెంట్ బీసీ కార్యదర్శి ఇరగన బోయిన హరికృష్ణ యాదవ్, కడప పార్లమెంట్ తెలుగు యువత సెక్రటరీ కొప్పలచిట్టిబాబు,సద్దాంహుస్సేన్,టిడిపినాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు..

# రాజంపేట కాంగ్రెస్ అసెంబ్లీ అభ్యర్థి కొరకు దరఖాస్తు చేసుకున్న సోమిశెట్టి మనోహర్ బాబు

**రాజంపేట ప్రతినిధి మేజర్ న్యూస్ :** విజయవాడ ,ఆంధ్ర ప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నుంచి సోమిశెట్టి మనోహర్ బాబు మాట్లాడుతూ డాక్టర్ యన్‌తులసిరెడ్డిఆదేశాలతోకాంగ్రెస్‌పార్టీతరఫున రాజంపేట నియోజకవర్గానికి అసెంబ్లీ దరఖాస్తు చేసుకోవడం జరిగినది అని తెలిపారు. కాంగ్రెస్ పార్టీలో గత12సంవత్సరాలుగాప్రజా సేవలో పలు కార్యక్రమాలు చేపట్టడం జరిగింది. 2024 అసెంబ్లీలో కాంగ్రెస్ పార్టీ పెద్దన్న పాత్ర పోషిస్తుందని తెలిపారు. పీసీసీ అధ్యక్షురాలుగా కీర్తిశేషులు మహా నేత వైయస్ రాజశేఖర్ రెడ్డి కుమార్తె వైఎస్ షర్మిల రెడ్డి రావడం కాంగ్రెస్ పార్టీకి పునర్ వైభవం వచ్చినది. అన్నారు



## నేడు కడపలో యాదవుల ఆత్మీయ మహాసభ



**ప్రొద్దుటూరు, మేజర్ న్యూస్:** నేడు కడపలో యాదవుల ఆత్మీయ మహాసభ నిర్వహిస్తున్నామని ఎమ్మెల్సీ రమేష్ యాదవ్ తెలిపారు. ఫిబ్రవరి 4 ఆదివారం ఉదయం 10.00 గంటలకు జిల్లా కేంద్రమైన కడప నగరం, తిరుపతి బైపాస్ రోడ్డు, బచ్చుంపల్లి డిఎస్ఆర్ ప్యారడైజ్ ఫంక్షన్ హాల్ నందు కమలాపురం శాసనసభ్యులుపి.రవీంద్రనాథ్ రెడ్డి ఆధ్వర్యంలోతానుసభాధ్యక్షులుగాకమలాపురం నియోజకవర్గం - వై.సి.పి. యాదవుల ఆత్మీయ మహాసభ నిర్వహించబడుతోందని వివరించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా డిప్యూటీసి.ఎం.అంజాద్ బాషా, వైఎస్ ఆర్సిపి జిల్లా అధ్యక్షులు, కడప మేయర్ సురేష్ బాబు, ఏపిఎస్ ఆర్టీసీ ఛైర్మన్ మల్లికార్జున రెడ్డి , వైయస్ఆర్ జిల్లా లోని వైసీపీ ముఖ్య నాయకులు, యాదవ ప్రము ఖులు పాల్గొం టున్నారని తెలిపారు. కావున కమలాపురం నియోజకవర్గంలోని వైఎస్ ఆర్సిపి యాదవ సోదరులు వై.సి.పి. యాద వుల ఆత్మీయ మహాసభ" కు భారీ ఎత్తున తరలివచ్చి సభను జయప్రదం చేయవలసిందిగా కోరారు.

## రామాపురంఎంపీడీవోగా డి.ప్రభాకర్



**రామాపురం మేజర్ న్యూస్ :** రామాపురం మండల అభివృద్ధి అధికారిగా డి. ప్రభాకర్ శనివారం బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అనంతపురం జిల్లా పామిడి మండలంలో ఎంపీడీవో గా పని చేస్తూ రామాపురం మండలానికి బదిలీ అయినట్లు ఆయన తెలిపారు. ఇక్కడ పనిచేస్తున్న ఎంపీడీవో హైదర్ వల్లి చక్రాయిపేట మండలానికి బదిలీపై వెళ్లారని అన్నారు.


# విలేఖరులు కావలెను

17 సంవత్సరాలుగా వెలువడుతున్న ప్రముఖ తెలుగు దినపత్రికలో పనిచేయడానికి మండల, నియోజకవర్గ, జిల్లా స్థాయిలో విలేఖరి, ఆర్.సి. ఇన్‌చార్జి, స్టాఫ్ రిపోర్టర్‌గా పని చేయడానికి వెంటనే దరఖాస్తు చేసుకోండి.

**కడప జిల్లా**

కడప నియోజకవర్గంలో
కడప సిటీ, క్రైం
టౌన్, అర్బన్
జమ్మలమడుగు నియోజకవర్గంలో
జమ్మలమడుగు అర్బన్,
మైలవరం,
పెద్దముడియం

ప్రొద్దుటూరు నియోజకవర్గంలో
ప్రొద్దుటూరు రూరల్, అర్బన్
మైదుకూరు నియోజకవర్గంలో
చాపాడు, ఖాజీపేట,
బీ మఠం
బద్వేలు నియోజకవర్గంలో
బద్వేలు ఆర్సీ ఇన్‌చార్జ్
బద్వేలు టౌన్,అర్బన్

**అన్నమయ్య జిల్లా**

రాయచోటిలో
రాయచోటి క్రైం, సంబేపల్లి
పీలేరు నియోజకవర్గంలో
గుర్రంకొండ
రాజంపేట నియోజకవర్గంలో
ఒంటిమిట్ట, వీరబల్లి
ఓబులవారిపల్లి, పెనగలూరు

మదనపల్లి నియోజకవర్గంలో
మదనపల్లి రూరల్, అర్బన్, క్రైమ్,
రామసముద్రం,
తంబళ్లపల్లె నియోజకవర్గంలో
పిటియం,

కడప వైఎస్సార్, అన్నమయ్య జిల్లాలలో అన్ని కేంద్రాల్లో పని చేయడానికి ఆసక్తి కలిగిన అనుభవజ్ఞులైన వారు సంప్రదించ వచ్చును.

సూర్య

యన్.ఆరీఫ్ అలి రీజినల్ మేనేజర్

ఇర్షాద్ బేగ్ బ్రాంచ్ మేనేజర్

సెల్ :
80740 10854
98854 04140
76720 42522


## మోదీ పథకాలను మహిళలు సద్వినియోగం చేసుకోవాలి

### - బిజెపి జిల్లా అధ్యక్షులు వంగల శశిభూషణ్ రెడ్డి




**ప్రొద్దుటూరు, మేజర్ న్యూస్:** మోదీ పథకాలను మహిళలు సద్వినియోగం చేసుకోవాలనిజిల్లా బిజెపి అధ్యక్షులు వంగల శశిభూషణ్ రెడ్డి సూచించారు. శనివారం బిజెపి నియోజకవర్గ కన్వీనర్ గొర్రె శ్రీనివాసులు ఆధ్వర్యంలో స్థానిక బిజెపి కార్యాలయంలో ప్రధానమంత్రి విశ్వకర్మ యోజన పథకంపై ఏర్పాటు చేసిన అవగాహన సదస్సులో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మహిళల ఉద్దేశించి మాట్లాడుతూప్రజలే నేరుగా లబ్ధి పొందే పథకం విశ్వకర్మ పథకం అని తెలిపారు. దేశంలో మహిళల ఆర్థిక అభివృద్ధి స్వావలంబన దిశగా కేంద్ర ప్రభుత్వం ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ప్రవేశపెట్టిన అనేక పథకాలను ప్రతి మహిళ సద్వినియోగం చేసుకోవాలని వివరించారు. సామాన్య ప్రజల కోసం కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రధానమంత్రి విశ్వకర్మ పథకం యొక్క ప్రయోజనాలను మహిళలకు తెలిపారు. ఎవరి ప్రమేయం లేకుండా ప్రజలే నేరుగా ఆన్లైన్ ద్వారా ఈ పథకం దరఖాస్తు చేసుకునే అవకాశం ఉందని గుర్తించామన్నారు. తాము దరఖాస్తు చేస్తామని ప్రభుత్వ ఉద్యోగులు కానీ రాజకీయ పార్టీ నాయకులు కానీ వాలంటీర్లు కానీ ప్రలోపడితే నమ్మి మోసపోవద్దని తెలిపారు. దరఖాస్తు పరిశీలన అనంతరం ఉచిత శిక్షణతో పాటు శిక్షణకాలంలో 500 రూపాయలు ఆర్థిక సహాయం చేస్తారన్నారు. ఈ పథకం నిరంతరం కొనసాగుతుందని మహిళలు వివిధ వృత్తుల ద్వారా రుణాలు పొందే అవకాశం ఉందన్నారు. మొదటి విడత ఒక లక్ష రూపాయలు రెండవ విడత రెండు లక్షలు మంజూరు చేస్తారన్నారు. అంతే కాకుండా 15 వేల రూపాయల విలువగల టూల్ కిట్ ఉచితంగా అందిస్తారని వివరించారు. బిజెపి కన్వీనర్ గొర్రె శ్రీనివాసులు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రధాని నరేంద్ర మోడీ ప్రవేశపెట్టిన పథకాలను సద్వినియోగం చేసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు. అలాగే గ్యాస్ కనెక్షన్ లేని వాళ్ళు దరఖాస్తు చేసుకుంటే కేంద్ర ప్రభుత్వం ఉచితంగా గ్యాస్ స్టవ్ తో పాటు కనెక్షన్ మంజూరు చేస్తారన్నారు. ఈ సమావేశంలో బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఉట్టి శ్రీనివాసులు బిజెపి రాష్ట్ర మహిళా నేతల సి.వి జయలక్ష్మి బిజెపి పట్టణ అధ్యక్షులు వంకధార నరేంద్రరావు జిల్లా కార్యదర్శి పి సుబ్రహ్మణ్యం బిజెపి నాయకులు శరత్ బాబు వద్దిసుబ్బయ్య మహిళా మోర్చా సుప్రజా తదితరులు పాల్గొన్నారు.

## బాబు ష్యూరిటీ - భవిష్యత్తుకి గ్యారెంటీ



**ప్రొద్దుటూరు అర్బన్ మేజర్ న్యూస్ :** స్థానిక మున్సిపల్ పరిధిలో వినాయక నగర్ 35వ వార్డు టిడిపి ఇంచార్జి .జి.వి.ప్రవీణ్ కుమార్ రెడ్డి ఆదేశానుసారం బాబు ష్యూరిటీ - భవిష్యత్తుకి గ్యారెంటీ పథకాలను ఇంటింటికి తిరిగి ప్రజలకు వివరిస్తూ ప్రవీణ్ రెడ్డి సతీమణి మౌనిక రెడ్డి , అక్క హరిత రెడ్డి కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో 35 వార్డ్ సబ్బు,38 వార్డ్ ఇట్టే సునీల్ కుమార్,34 వార్డ్ రాఘువ ,40 వార్డ్ పల్లా లక్ష్మీదేవి,41 శూలం శివప్రసాద్ 37 పొట్టి పాటి గంగాధర్,కె.వి కృష్ణారెడ్డి,మోత్కూర్ వెంకట సుబ్బయ్య,మాజీ కౌన్సిలర్ పాణ్యం సుబ్బరాయుడు పర్లపాడు చంద్ర, మాజీ కౌన్సిలర్ భాగ్యమ్మ ,భగసింగ్ కాలనీ పట్నం మాబాష, గోపవరం గగ్గుటూరి గౌస్ మొహిద్దీన్, ఆచార్ల కాలనీ మార్తల ప్రతాపరెడ్డి, హొటల్ మధు,టిడిపి నాయకులు కార్యకర్తలు నందమూరి అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.


సూర్య

పాఠకులకు విజ్ఞప్తి

సూర్య పత్రికకు ప్రజలే మార్గదర్శకులు. నేటి దినపత్రిక సూర్యలో ప్రచురితమయ్యే కథనాలు, వార్తలు మీకు నచ్చిన, నచ్చని అంశాలను ఎప్పటికప్పుడు మా దృష్టికి తీసుకువస్తే మేము వార్తలను మరింత ఆసక్తికరంగా తీర్చిదిద్దడానికి వీలవుతుంది.

9885404140 ఫోన్ నెంబర్‌కు ప్రతి రోజూ ఉదయం 10 నుంచి సాయంత్రం 5 గంటల మధ్య మీ అభిప్రాయాలు తెలియజేయవచ్చు. మీరు చెప్పేది క్లుప్తంగా సూటిగా పద్ధతిగా వుండాలి. ఇప్పటికే చాలా మంది పంపుతున్న విమర్శలు, సూచనలు మాకు బాగా ఉపయోగప డుతున్నాయి. వారందరికీ కృతజ్ఞతలు.

అభిప్రాయాలు పంపదలిస్తే...

ప్రజా స్పందన, నేటి దినపత్రిక సూర్య

వైఎస్ఆర్ కడప, అన్నమయ్య జిల్లాలు

8074010854,9885404140

ఈ నెంబర్లకు సంప్రదించండి


## బిజెపి ఆధ్వర్యంలో సంబరాలు

**రాజంపేట ప్రతినిధి మేజర్ న్యూస్ :** శనివారం రాజంపేటలోని బిజెపి కార్యాలయంలో బిజెపి పార్టీలో రాజకీయ కురువృద్ధుడు అయోధ్య రథయాత్రకు సారథ్యం వహించి కన్యాకుమారి నుండి కాశ్మీర్ వరకు రథయాత్ర చేసిన రామ భక్తుడు మాజీ ఉప ప్రధానమంత్రి మాజీ బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు శ్రీ లాల్ కృష్ణ అద్వానీ కి కేంద్ర ప్రభుత్వం భారతరత్న ప్రకటించినందుకు బిజెపి కార్యాలయం దగ్గర మార్కెట్ సముదాయం నందు టపాసులు కాల్చి మిఠాయిలు పంచుకొని సంబరాలు చేసుకోవడం జరిగింది. ఈ సందర్భంగా బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నంద్యాల జిల్లా ఇన్చార్జి పోతుగుంట రమేష్ నాయుడు మాట్లాడుతూ అద్వానీకి భారతరత్న వచ్చిందే అంటే కార్యకర్తలు అందరికి కూడా వచ్చినంత సంతోషంగా సంబరాలు చేసుకోవడం జరుగుతుంది అని అన్నారు ఎందుకంటే పార్టీ రెండు స్థానాలు నుంచి ఈరోజు 303 స్థానాలకు ఎదిగిందంటే దాని వెనక ఎంతో కృషి పట్టుదల అలుపెరగకుండా నిరంతరం ప్రజల మధ్యలో ఉండి భారతదేశం మొత్తం రథయాత్ర పేరుతో మరియు సమస్యల పేరుతో తిరిగిన ఏకైక వ్యక్తి అద్వానీకారని అలాగే వారు భారత దేశ ఉప ప్రధానిగా ఉన్నప్పుడు పోగ్రాంలో అణు పరీక్షలు నిర్వహించి ప్రపంచాన్ని నివ్వెరపరిచేలాగా భారతదేశ జెండాను రెపరెపలాడించే చేసిన ఘనత కూడా లాల్ కృష్ణ అద్వానీకి దక్కుతుందని వార న్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి ఓబీసీ మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి పట్టుపగల ఆదినారాయణ పట్టణ ప్రధాన కార్యదర్శిజేకేనాగరాజుపట్టణఉపాధ్యక్షులు పెనుగొండ రమణ బీజేవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పి సూర్యచంద్ర బిజెపి పార్లమెంట్ నాయకులు తోట నగేష్ బిజెపి సీనియర్ నాయకులు సుబ్బరాయుడు శాస్త్రి మహిళా మోర్చా నాయకురాలు పాల్గొన్నారు



## వ్యాసరచన పోటీల్లో విద్యార్థులు ప్రతిభ

**వేంపల్లె మేజర్‌న్యూస్:** వ్యాసరచన పోటీల్లో ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులు ప్రతిభ చూపినట్లు ప్రిన్సిపాల్ డాక్టర్ సి.యోగాంజనేయులు పేర్కొన్నారు. శనివారం ఆ కళాశాల నందు వివిధ వక్తృత్వ, క్విజ్ పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు ఆయన బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ స్వామి వివేకానంద జీవిత విశేషాలు, ప్రశంగాలపై స్థానిక స్వామి వివేకానంద హైస్కూల్ మేనేజ్మెంట్ నిర్వహించిన పోటీల్లో తమ కళాశాల విద్యార్థులు ప్రథమ, ద్వితీయ స్థానాలు క్కెవసం చేసుకున్నారని హర్షం వ్యక్తం చేశారు. అలాగే విధ్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# కేసీ కెనాల్ బ్రిడ్జి పైన గుంతలు పడి రంధ్రాలు ఏర్పడ్డాయి సమస్యను పరిష్కరించాలి



### ప్రయాణికులకు వాహనదారులకు ప్రమాదకరంగా మారిన కేసీ కెనాల్ బ్రిడ్జి

**మైదుకూరు మేజర్‌న్యూస్ :** మైదుకూరు పట్టణం పోరుమామిళ్ల రోడ్డులోని కేసీ కెనాల్ బ్రిడ్జి పైన గత మూడు నాలుగు నెలలుగా బ్రిడ్జి త్వరలు ఏర్పడి పగటిపూట టూ వీలర్స్ వాహనదారులు, రాత్రిపూట నడకతో వెళ్లే ప్రజలు ప్రమాద బారిన పడుతావున్న ఆర్ అండ్ బి అధికారులు మరమ్మతు చర్యలు చేపట్టకపోగా ప్రమాద సూచిక బోర్డును కూడా ఏర్పాటు చేయకపోవడం అధికారుల నిర్లక్ష్యానికి నిదర్శనంగా కనిపిస్తొ ఉందని రైతు సేవాసమితి కడప జిల్లా అధ్యక్షులు ఏవి.రమణ అన్నారు.ఆ దారిన వెళ్లే ప్రజల పిలుపుతో సమస్య పరిశీలనకు వెళ్లిన రమణ మాట్లాడుతూ ప్రతిరోజు అదే దారిలో వెళ్లే మైదుకూరు మున్సిపల్ ఆఫీస్ కు వెళ్లే మున్సిపల్ అధికారులు, అలాగే మైదుకూరు మండల రెవెన్యూ కార్యాలయం కెళ్లే రెవెన్యూ అధికారులు, అలాగే ప్రజల ఓట్ల కోసం ప్రతిరోజు ఆ దారిలో వెళ్లే పాలకులకు, రాజకీయ పార్టీ నాయకులకు, కేసీ కెనాల్ బ్రిడ్జి దెబ్బతిని ప్రమాద బారిన పడుతున్న ప్రజల సమస్య కనిపించకపోవడం చాలా అన్యాయంగా ఉందని ప్రజల కోసం పనిచేసే అధికారులు, పాలకులకు ప్రతినిత్యం అగుపించే సమస్య పరిష్కారానికి ప్రయత్నించకపోవడం నిర్లక్ష్యంగా వ్యవహరించడం బాగాలేదని. వెంటనే సమస్య పరిష్కారానికి ప్రయత్నం చేయకపోతే రైతు సేవా సమితి ఆధ్వర్యంలో ప్రజలను కలుపుకొని సమస్య పరిష్కారానికి ఆందోళన నిర్వహిస్తామని తెలియజేస్తున్నాం.ఈ సమస్య పరిశీలన కార్యక్రమంలో ఏవి రమణ తో పాటు కడియం శ్రీనివాసులు, భూమి రెడ్డి వెంకట్ రమణ, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## మున్నూరు హైస్కూల్‌కు మైక్ వితరణ చేసిన విజన్స్ స్వచ్ఛందసేవా సంస్థ అధ్యక్షులుపోతుగుంట రమేష్ నాయుడు



**రాజంపేట ప్రతినిధి మేజర్ న్యూస్ :** రాజంపేటలోని మన్నూరు హై స్కూల్ నందు మానవతా స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో సంస్థ అధ్యక్షులు షేక్ అబ్దుల్లా మరియు విజన్స్ స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్షులు పోతుగుంట రమేష్ నాయుడు ఆర్థిక సహకారంతో పాఠశాలకు మైక్ వితరణ చేయడం జరిగింది ఈ కార్యక్రమానికి పాఠశాల ప్రధానోపాధ్యాయులు పరిమళ అధ్యక్షత వహించారు ఈ సందర్భంగా పోతుగుంట రమేష్ నాయుడు మాట్లాడుతూ ప్రతి పాఠశాలలో విలువలతో కూడిన విద్యను బోధించాలని చిన్న వయసులోనే విద్యార్థులు తరగతి నాలుగు గోడల మధ్యలోనే తమ భవిష్యత్తు నిర్ణయించబడుతుందని కావున విద్యార్థులందరూ కూడా తమ జీవితంలో ఏ స్థాయిలో ఉండాలో ఇప్పుడే నిర్ణయించుకుని దానికి తగ్గట్టు కృషి చేయాలని ప్రతి ఒక్కరు కూడా తల్లి తండ్రి గురువు దైవం అనే సూత్రాన్ని పాటించిన వారందరూ కూడా జీవితంలో ఉన్నత స్థాయికి ఎదుగుతారని అన్నారు ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు పరిమళ మానవతా స్వచ్ఛంద సంస్థ అధ్యక్షులు షేక్ అబ్దుల్లా మానవతా స్వచ్ఛంద సంస్థ డైరెక్టర్ జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత వేణుగోపాల్ నాయుడు ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు పిల్లలు పాల్గొన్నారు

## ఆ నలుగురైన మే ఐ హెల్ప్ యు ఫౌండేషన్ సభ్యులు

**ప్రొద్దుటూరు మేజర్ న్యూస్:** స్థానిక పెద్దగుంత దగ్గర సంజీవ్ నగర్ కు చెందిన కొమ్మా రంగమ్మ (73) అనే వృద్ధురాలు అనారోగ్యంతో మరణించగా అంత్యక్రియలు చేయడానికి ఎవరు రాకపోవడంతో స్థానిక వార్డు కౌన్సిలర్ ప్రకాశ్ ఫోన్ ద్వారా మే ఐ హెల్ప్ యు ఫౌండేషన్ ఛైర్మన్ మోరె లక్ష్మణ్ రావుని సంప్రదించగా వారు వెంటనే స్పందించి శనివారం హిందు స్మశాన వాటికలో హిందూ సంప్రదాయం ప్రకారంగా అంతిమ సంస్కరణలు నిర్వహించారు. అదేవిధంగా గవర్నమెంట్ హాస్పిటల్ నందు రఫీ అనే అనాథ వృద్దుడు అనారోగ్యం చేత చనిపోగా హాస్పిటల్ సిబ్బంది మే ఐ హెల్ప్ యు ఫౌండేషన్ చైర్మన్ మోరె లక్ష్మణ్ రావుని సంప్రదించగా వెంటనే స్పందించి అన్ని తామై ఇరువురి అనాథ మృతదేహాలకు హిందూ సంప్రదాయ ప్రకారంగా అంత్యక్రయలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సిఇఓ మల్లికార్జున, ఫౌండేషన్ టౌన్ ప్రెసిడెంట్ సుబహాన్, చంద్ర, ముని, భాస్కర్(కానిస్టేబుల్), కృప అగ్ని షారున్ ట్రస్ట్ సభ్యులు పాపిశెట్టీ వెంకటలక్షుమ్మ, సుమన్ బాబు, సురేష్ తదితరులు పాల్గొన్నారు.



## ఆచార్య మూల మల్లికార్జున రెడ్డికి నంది అవార్డు రావడం జిల్లాకు గర్వకారణం

### నా బాల్య మిత్రుని ప్రతిభ కు పురస్కారాల పంట ఆనంద దాయకం –ఏపీ ఎస్ ఆర్టీసీ మాజీ జోనల్ చైర్మన్ రెడ్యం

**మైదుకూరు మేజర్‌న్యూస్ :** మైదుకూరు నియోజకవర్గం లోని ఖాజీపేట మండలం, తుడమలదిన్నె గ్రామం కు చెంది కడప నగరం లో కాపురం ఉంటున్న కవి, రచయిత, నాటక కర్త, నటుడు, యోగి వేమన యూనివర్సిటీ పాలక మండలి సభ్యులు, నా బాల్య మిత్రుడు సకల కళా వల్లభుడు ఆచార్య మూల మల్లికార్జున రెడ్డి కి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రతిష్టా త్మకంగా నిర్వహించే నంది నాటక పోటీల్లో మూల మల్లికార్జున రెడ్డి రచించిన నాటక వికాసం అనే గ్రంధానికి ఉత్తమ గ్రంధ పురస్కారం నంది అవార్డు ఇటీవల రావడం వైస్సార్ జిల్లా కే గర్వ కారణమని ఇటువంటి వ్యక్తి మా మండల వాసి కావడం గర్వకారణం, సంతోష దాయకం అని ఏపీ ఎస్



ఆర్టీసీ మాజీ జోనల్ చైర్మన్ రెడ్యం వెంకట సుబ్బారెడ్డి కొనియాడారు. కడప నగరం లోని మానస ఇన్ హెూటల్ లో శనివారం రెడ్యం పట్టు శాలువా కప్పి, పూల మాల వేసి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా రెడ్యం మాట్లాడుతూ నంది అవార్డు తో పాటు లలిత కలాభి రామ పించము వారు ఇటీవల హైదరాబాద్ లో నిర్వహించిన కార్యక్రమం లో ఉత్తమ నాటక కర్త గా మరో ఆత్మీయ పురస్కారం అందుకోవడం అత్యంత ఆనంద దాయకమన్నారు. జిల్లా లో కళా రంగానికి మూల మల్లికార్జున రెడ్డి సేవలు మరువలేనివని కీర్తిస్తూ..ఇలాంటి వ్యక్తి నా బాల్య మిత్రుడు కావడం సంతోష దాయకం, ఆనంద దాయకం అని రెడ్యం పేర్కొన్నారు.

## బద్వేల్ టిడిపి టికెట్ గతంలో పోటీ చేసి ఓడిపోయిన డాక్టర్ రాజశేఖర్‌కు ఇవ్వాలి

**కలసపాడు మెజర్ న్యూస్ :** బద్వేలు నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ ఎన్నికల్లో పోటీ చేసేందుకు సిద్ధంగా ఉన్న వ్యక్తుల విషయంలో అధిష్టానం దృష్టికి తీసుకువస్తే ఏ వ్యక్తికి ఇవ్వాలనే నిర్ణయం పై టిడిపి నేత లు తీవ్రంగా తప్పుపడుతున్నారు.బద్వేల్ టిడిపి రాజకీయ చరిత్రలోని కెలితే ఎలక్షన్ ఎలక్షన్లకు కొత్త వ్యక్తిని తెరపైకి తీసుకురావడం వారిని ఓడించి ఉద్యోగరీత్యా, ఆర్థికంగా దెబ్బతీసి మరో వ్యక్తికి టికెట్ కేటాయి ంచడం అనేది ఎస్సీ సామాజిక వర్గానికి అవమానించినట్లుగా భావి స్తున్నాం. అగ్రకులానికి చెందినవారు నాలుగు, ఐదు దఫాలుగా ఓడిపోయి నప్పటికీ వారినే ఎమ్మెల్సీ ని చేసి మంత్రి పదవి ఇచ్చి ప్రోత్సహిస్తున్న, వైఎస్ జగన్మోహన్ రెడ్డికి,మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఎస్సీల పట్ల ఇలా వ్యవహరించడం కరెక్ట్ కాదు. ఎలాంటి రాజకీయ అనుభవం లేనప్పటికీ ఎలక్షన్లకు రెండు నెలల ముందు పార్టీలోకి వచ్చిన వారికి టికెట్లు ఇచ్చి వారు ఓడిపోగానే మరో అవకాశం లేకు ండా వారిని పార్టీ నుండి గెంటి వేయడం అనేది ఎస్సీలు రాజకీయా లకు పనికిరారని ముద్ర వేసినట్లు ఉందని వారు అన్నారు ఎలక్షన్లు ఎప్పుడు జరిగినా ఎన్ని ఒకసారి ఓడి పోయిన ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీలకు చెందిన అభ్యర్థులను మాత్రమే పక్కన పెట్టి ఓసీలకు మాత్రం జీవితాంతం వాళ్ళ నియోజకవర్గాలలోని పోటీ చేసే అవకాశం కల్పించడం న్యాయమా అంటూ పలువురు నేతలు విమర్శిస్తున్నారు.డాక్టర్ రాజశేఖర్ ప్రభుత్వ డాక్టర్ గా తన ఉద్యోగాన్ని వదులు కొని ఓడి పోయినప్పటికీ ఐదు సంవత్సరాలుగా పార్టీకి సేవ చేస్తూ ఉంటే ఆయనను కాదని మరో వ్యక్తికి ఎమ్మెల్యే అభ్యర్థిగా అవకాశం ఇవ్వడాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాం. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలో ఒకరు, ఇద్దరికీ టికెట్ ఇవ్వకపోతే జగన్మో



హన్ రెడ్డిని తీవ్రంగా విమర్శిస్తున్న తెలుగుదేశం పార్టీ నాయకులు రాజకీయంగా నిలదొక్కుకోకుండా ఎలక్షన్ ఎలక్షన్ కు కొత్త వ్యక్తిని పోటీలో నిలపడాన్ని ఎలా సమర్థిస్తారు? కొందరు వైసీపీ నుంచి టిడిపిలో చేరినంత మాత్రాన వాపును చూసి బలుపు అనుకుంటే మరోసారి కూడా టిడిపి ఓటమి ఖాయం అని కలసపాడు మండలం చెన్నారెడ్డి పల్లె గ్రామానికి చెందిన టిడిపి యువ నాయకుడు ఓబులాపురం రాజు మాట్లాడటం జరిగింది. ఇకనైనా పార్టీలను బ్రతికించుకునేందుకు అనుభవం ఉండే వారిని ఒకసారి పోటీ చేసి ఓడిన అభ్యర్థులను మరోసారి ఎన్నికల్లో నిలబెడితే వారి పట్ల సానుభూతి వారికున్న నెట్వర్క్ ప్రత్యేక ప్రణాళికతో నిలిచి గెలుపు బాటకు దారి తీస్తాయని ఇక మీదట నైనా తెలుగుదేశం పార్టీలో చేసి గతంలో ఓడిన డాక్టర్ ఓబుళాపురం రాజశేఖర్ ను అభ్యర్థులను స్వాగ తించి వారికి ప్రాధాన్యత కల్పించి వారి వెనుక ఉన్న దళిత జాతి బడుగు బలహీన వర్గాల ఓటర్లను చైతన్య పంతుల్నిచేసిగెలుపుజండా ఎగర వేస్తారనినియోజకవర్గంలోని సీనియర్ నాయకులుమేధావులుయువత గంటా పదంగా దీనిపై దృష్టి నిలిపి విశ్లేష కులుఅభిమానులు చెబుతున్నారు.

## ఆటోమోటివ్ సాఫ్ట్‌వేరుపై అవగాహన పెంచుకోవాలి

### – మిట్స్ కళాశాల విద్యార్థులకు వర్క్ షాప్

**కురబలకోట,మేజర్ న్యూస్ :** మదనపల్లె పట్టణం సమీపంలో గల మదనపల్లె ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్ (మిట్స్ కళాశాల) నందు ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికిషన్ ఇంజనీరింగ్ విభాగము శనివారం ఆటోమాటివ్ సాఫ్ట్వేర్ డెవలప్మెంట్ అండ్ టూల్సుపై వర్క్ షాప్ ను విద్యార్థులకు నిర్వహించారు.ఈ కార్యక్రమానికి కళాశాల పూర్వ విద్యార్థి గౌతమ్ నాయుడు,గణేష్ మరియు గోవర్ధన్ హాజరయ్యారు.ముందుగా స్మార్ట్ బైట్ టెక్నాలజీ బెంగళూరు సాఫ్ట్వేర్ ఇంజనీర్ గౌతమ్ నాయుడు మాట్లాడుతూ ఆటోమోటివ్ సాఫ్ట్‌వేర్ డెవలప్‌మెంట్ ప్రక్రియ సంక్లిష్టమైనది సమయం తీసుకుంటుందని,అందుకే సరైన సాఫ్ట్‌వేర్ డెవలప్‌మెంట్ సాధనాలను ఉపయోగించడం ఆటోమోటివ్ సాఫ్ట్‌వేర్ డెవలప్‌మెంట్ కోసం ఉత్తమ పద్ధతులను అనుసరించడం చాలా ముఖ్యమన్నారు.విద్యార్థులు అలా చేయడం ద్వారా సురక్షితమైన,విశ్వసనీయమైన ప్రమాణాలకు అనుగుణంగా ఉండే ఆటోమోటివ్ సాఫ్ట్‌వేర్‌ను నిర్ధారించగలరని,వీటిపై అవగహన పెంచుకోవాలన్నారు.ఆటోమోటివ్ సాఫ్ట్‌వేర్ సాంప్రదాయకంగా సి సింంలో అభివృద్ధి చేయబడింది, ఎందుకంటే ఈ భాషలు వనరుల నిర్బంధిత ఎంబెడెడ్ సిస్టమ్‌లకు చాలా అనుకూలంగా ఉంటాయని,అయినప్పటికీ



ఈ భాషలు మెమొరీ భద్రతడేటా రేస్ పరిస్థితులకు సంబంధించిన సమస్యలకు ఎక్కువగా గురవుతాయన్నారు.ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ రామనాథన్,విభాగాధిపతి డాక్టర్ రాజశేఖరన్ తదితరులు పాల్గొన్నారు.

# పర్యావరణ పరిరక్షణలో భాగంగా చిత్తడి నెలల దినోత్సవం

జీవకోటికి ఆధారితమైన చిత్తడి నేలల పరిరక్షణ మనందరి బాధ్యతుఫారెస్ట్ డిప్యూటీ రేంజ్ ఆఫీసర్ శ్యాంసుందర్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ భూమిరెడ్డి రవి కళ్యాణ్



**మైదుకూరు మేజర్ న్యూస్ :** మైదుకూరు లోని వనిపెట్ రోడ్‌లో ఉన్నటువంటి శ్రీబాల శివ యోగేంద్ర మహారాజ్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ ఎస్ బి సురేష్ బాబు,ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ వైస్ ప్రిన్సిపల్ భూమిరెడ్డి రవి కళ్యాణ్ ఆధ్వర్యంలో చిత్తడి నేలల దినోత్సవం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వనిపెంటలోని ఫారెస్ట్ అధికారులు ఫారెస్ట్ డిప్యూటీ రేంజ్ ఆఫీసర్ శ్యాంసుందర్ ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ అసిస్టెంట్ బీట్ ఆఫీసర్ ఫారెస్ట్ సిబ్బందులు ఆధ్వర్యంలో పర్యావరణ పరిరక్షణలో భాగంగా ఎర్ర చెరువు ప్రాంతం నందు చిత్తడి నేలపై విద్యార్థులకు అవగాహన సదస్సు ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఫారెస్ట్ డిప్యూటీ రేంజ్ ఆఫీసర్ శ్యాంసుందర్ మరియు ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ భూమిరెడ్డి రవి కళ్యాణ్ మాట్లాడుతూమన చిత్తడి నేలను కాపాడుకుందాం భారతదేశ చిత్తడి నేలలు ప్రాముఖ్యత వాటి ముప్పు పరిరక్షణ కొరకు అవగాహన సదస్సు చిత్తడి నేలలు అంటే సంవత్సరంలో ఎక్కువ భాగం నీటిమట్టం భూమి ఉపరితలం దగ్గర లేదా పైన ఉండే భూభాగాలు అని మనిషికి మరియు చిత్తడి నేలల అనుబంధం పురాతనమైందని నాగరికత యొక్క మొదటి సంకేతాలు సింధునయులు డెల్టా మరియు టైగ్రిస్ మరియు ప్రేయర్స్ నదులు సారవంతమైన నేలవంక ఒంటిచిత్తడి నెలలు ఆవాసలలో ఉద్భవించాయని చిత్తడి నేలలు భూమి యొక్క భూపరితలంలో దాదాపు 6% ఆక్రమించాయని చిత్తడి నేలలు మడుగులు బోగులు ఫ్రెండ్స్ మరియు మడ అడవులు వంటి అనేక రకాల చిత్తడి నెలలు ఉన్నాయని అవి అత్యంత సంపన్నమైన వైవిధ్యమైన తేలికగా ఉండే సహజ వనరులకు నిలయంగా ఉన్నాయని వివిధ రకాల వృక్ష జంతు జీవితాలకు మద్దతునిస్తాయని జీవశాస్త్ర పరంగా అవి అత్యంత ఉత్పాదక పర్యావరణ వ్యవస్థలో ఒకటి అని భారతదేశ వివిధ భౌగోళిక ప్రాంతాలలో పంపిణీ చేయబడిన చిత్తడి నేలల పర్యావరణ వ్యవస్థ సంపదలను కలిగి ఉందని చిత్తడి నేలను కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరి పైన ఉందని వాటి ద్వారా మనుషులు జీవకోటి రాశులు వృక్షాలు పుష్కలంగా పర్యావరణానికి అద్భుతాలు ఇస్తాయని వరదలను తనిఖీ చేయడంలోనూ తీర కూతను నిరోధించడంలోనూ తుఫానులు అలల వంటి ప్రకృతి వైపరీత్యాల ప్రభావాలను తగ్గిం చడంలో సహాయపడతాయని ఎక్కువ కాలం నీటిని నిలువ చేస్తాయని భారీ వర్షపాత సమయంలో వరదలకు కారణమయ్యే అదనపు వరద నీటిని నిలుపుకునే వారి సామర్థ్యం దిగువకు స్థిరమైన ప్రవాహ పాల నను నిర్వహించడం వీటి నాణ్యతను కాపాడడం ఈ ప్రాంతంలోని జలజీవులకు అలాగే మానవ సమాజాలకు జీవన ఉత్పాదకతను పెంచుతుందని ముంపునకు గురైన చిత్తడి నేలలు వర్షపు నీటిని నిల్వ చేయడంలో చాలా ప్రభావితంగా ఉంటాయని భూగర్భ జలాలు జలాశయాలను రీఛార్జ్ చేయడానికి ప్రాథమిక మూలంగా ఉంటుందని చిత్తడి నేలలు నష్టం పర్యావరణం మరియు పర్యావరణ సమస్యకు దారితీస్తుందని అవి అనుబంధిత జనాభా యొక్క సామాజిక ఆర్థిక ప్రయోజనాలపై ప్రత్యక్ష ప్రభావాన్ని చూపుతాయని పెరిగిన వరదలు జాతుల శీనత వైకల్యం అంతరించిపోవడం నీటి నాణ్యత చేయించడం వంటి తీవ్రమైన పరిణామాలు సంభవించవచ్చని భారతదేశంలో చిత్రనీరుల పరిరక్షణ ప్రయత్నాలు 1987లో ప్రారంభమయ్యాయి చిత్తడి నేలలు అధికారిక పరిధి విస్తరించి వ్యవసాయం మత్స్యశాఖ నీటిపారుదల రెవెన్యూ పర్యాటకం జల వనరులు స్థానిక సంస్థల వంటి వివిధ శాఖల పరిధిలోకి వస్తుందని చిత్తడి నేలను కాపాడుకొని వాటిని పరిరక్షిస్తే ప్రకృతి పరంగా ఎటువంటి వినాశనం కాకుండా జీవకోటి మనుగడకు చిత్తడి నెలలు ఎంతగానో ఉపయోగపడతాయని విద్యార్థులకు సూచనలు సలహాలు ఇవ్వడం జరిగింది.

# ప్రైవేటు ఉపాధ్యాయులను మోసం చేసిన ఉపాధ్యాయ ఎమ్మెల్సీ..




**జమ్మలమడుగు మేజర్‌న్యూస్ :** గత ఏడాది జరిగినటువంటి ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో ప్రైవేటు ఉపాధ్యాయ ఓట్లు దండుకొని వారికి ఇచ్చిన హామీలను ఏమాత్రం పట్టించుకోకుండా గాలికి వదిలేసారని సిపిఐ జమ్మలమడుగు కార్యదర్శి ప్రసాద్ అన్నారు శనివారం నాడు స్థానిక ఎన్జీవో నందు విలేకరుల సమావేశం నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రైవేటు ఉపాధ్యాయులకు బ్యాంకుల ద్వారా రుణాలు ఇప్పిస్తాం ఇంటి స్థలాలు ఇస్తామని చెప్పి ఓట్లు దండుకున్నటువంటి ఎమ్మెల్సీ రామ చంద్రారెడ్డి గెలిచి ఏడాది కావస్తున్న ఇంతవరకు ఉపాధ్యాయుల గురించి పట్టించుకోకపోవడం చాలా దారుణం అని వారన్నారు మెగా డీఎస్సీ ద్వారా ఉపాధ్యాయ పోస్టులు భర్తీ చేస్తామని చెప్పి. ఈరోజు ప్రభుత్వం నామ మాత్రపు ఉపాధ్యాయులు పోస్ట్ భర్తీ చేస్తామని చెబుతున్న ఎమ్మెల్సీ మాట్లాడకపోవడం ఇది సమంజసం కాదని వారన్నారు గతంలో ఉపాధ్యాయ సంఘాలు ఆందోళన చేపట్టి అప్రెంటిషిప్ విధానాన్ని రద్దు చేస్తే ప్రస్తుతం ప్రభుత్వం ఉపాదయ పోస్టులను అప్రెంటిస్ విధానంలో జీతాలు ఇవ్వాల అనడం ఆ విధానం పైన ఎమ్మెల్సీ మాట్లాడకపోవడం ఇది ప్రైవేటు ఉపాధ్యాయులను నిరుద్యోగ యువతను మోసం చేసినట్టు కాదా అని వారు అన్నారు. వెంటనే డీఎస్సీ పోస్టుల భర్తీపై ఎమ్మెల్సీ ముఖ్యమంత్రి తో మాట్లాడి పోస్టులు పెంచే పరిస్థితి తీసుకొని రావాలని అదేవిధంగా ఏదైతే ఎన్నికల ముందు వాగ్దానం చేశారో వాటన్నింటినీ ఎమ్మెల్సీగా నెరవేర్చాలని వారు డిమాండ్ చేశారు

# జగన్ రెడ్డి మెగా డీఎస్సీ కాదు

ప్రజలను దగ చేస్తున్న డిఎస్సి – టిడిపి ఇన్చార్జి భూపేష్ రెడ్డి
ప్రజలను ఇంకా ఎంతకాలం మోసం చేస్తారు జగన్ రెడ్డి




విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న భూపేష్ రెడ్డి

**జమ్మలమడుగు మేజర్ న్యూస్ :** జగన్ రెడ్డి మెగా డీఎస్సీ కాదు దగాడిఎస్సి ద్వారా ప్రజలను మరింత మోసం చేయడానికి డిఎస్పి పేరుతో అందరిని మోసం చేస్తున్నారని టిడిపి ఇన్చార్జి భూపేష్ రెడ్డి అన్నారు శనివారంజమ్మలమడుగు తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో మీడియా సమావేశం నిర్వహించిన భూపేష్ రెడ్డి . ఈ సందర్భంగా భూపేష్ రెడ్డి మాట్లాడుతూముఖ్యమంత్రి జగన్ రెడ్డి వదిలింది మెగా డీఎస్సీ కాదు...దగా డీఎస్సీ అన్నారు. రాష్ట్రంలో 50,892 ఖాళీలుంటే, 6,100 పోస్టులకే నోటిఫికేషన్ ఇవ్వడం నిరుద్యోగుల్ని వంచించడం కాదా అని ప్రశ్నించారు. డీఎస్సీ పేరుతో ఎన్నికల్ని దృష్టిలో పెట్టుకొనే జగన్ రెడ్డి కొత్త డ్రామాకు తెర తీశారన్నారు. జనవరి 1న జాబ్ క్యాలెండర్ విడుదల చేస్తానని చెప్పినజగన్ ఈ నాలుగన్నరేళ్లు జగన్ చేసింది ఏం లేదన్నారు. నిరుద్యోగుల ఆశలపై నీళ్లు చల్లేలా బొత్సా కల్లబొల్లి మాటలు చెప్తున్నారన్నారు. జగన్ నిర్వాకంతో దేశవ్యాప్తంగా 11 శాతం నిరుద్యోగం ఉంటే ఏపీలో మాత్రం 24శాతం ఉందన్నారు. యువతను వంచించి రాష్ట్రాన్ని నిరుద్యోగాంధ్రప్రదేశ్‌గా జగన్ మోహన్ రెడ్డి మార్చారన్నారు. దేశంలో ఎక్కడ గంజాయి పట్టుబడిన దాని మూలాలు ఆంధ్రప్రదేశ్ లోనే ఉండటం జగన్ రెడ్డి అరాచక పాలనకు నిదర్శనమన్నారు. ముఖ్యమంత్రి సభ కోసం ఇంటర్మీడియట్ పరీక్ష వాయిదా వేసి విద్యార్థుల జీవితాలతో జగన్ రెడ్డి ఆడుకుంటున్నారన్నారు. విద్యావ్యవస్థతోజగన్‌రెడ్డి రాజకీయాలు చేస్తున్నారు. ఈకార్యక్రమంలోటిడిపిరాష్ట్ర కార్యదర్శి రమణారెడ్డి, జిల్లా అధికార ప్రతినిధి పొన్నతోట శ్రీనివాసులు, సూర్యనారాయణరెడ్డి,నరసింహులు, గౌస్ మోదిన్, మహబూబ్ బాషా తదితరులు పాల్గొన్నారు.

# హనుమాన్ లీలా విలాసం- దేవతా విజ్ఞానం గూర్చి ప్రవచనం

హిందూ ధార్మిక సేవాసమితి వ్యవస్థాపక అధ్యక్షులు శ్రీ బాల బ్రహ్మానంద సరస్వతి స్వామీజీ



**చక్రాయపేట మేజర్‌న్యూస్ :** చక్రాయపేట మండలంశ్రీ వీరాంజనేయ స్వామివారి దేవస్థానం, గండి క్షేత్రము లోశనివారం నైమిషారణ్యం పీఠాధిపతులు, హిందూ ధార్మిక సేవాసమితి వ్యవస్థాపక అధ్యక్షులు శ్రీ బాల బ్రహ్మానంద సరస్వతి స్వామీజీ శ్రీ హనుమాన్ లీలా విలాసం మరియు దేవతా విజ్ఞానం గూర్చి ప్రవచనం చేశారు. ఈ కార్యక్రమాల్లో భాగంగా శనివారం కావడంతోఅధికంగాభక్తాదులుహాజరై స్వామివారి ప్రవచనాన్ని శ్రద్ధగా ఆలకించారు. ముందుగా ఆలయానికి చేరుకున్న స్వామీజీ కి ఆలయ అసిస్టెంట్ కమిషనర్ అలవలపాటి ముకుంద రెడ్డి, చైర్మెన్ కావలి క్రిష్ణ తేజ స్వాగతం పలుకగా ప్రధాన, ఉప ప్రధాన అర్చకులు కేసరి స్వామి, రాజా స్వామి ఆలయ మర్యాదలతో పూర్ణకుంభ స్వాగతం పలికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ సిబ్బంది భక్తులు తదితరులు పాల్గొన్నారు



# రెడ్యం సునీల్ కుమార్ రెడ్డి త్వరిత గతిన కోలుకోవాలని రెడ్యం ఆకాంక్ష

డాక్టర్. జహంగీర్ బాషాతో చర్చించి మెరుగైన వైద్య సేవలు అందించాలని కోరిన రెడ్యం



**మైదుకూరు మేజర్‌న్యూస్ :** మైదుకూరు నియోజకవర్గం లోని ఖాజీపేట మండలం, దుంపలగట్టు గ్రామానికి చెందిన మా సమీప బంధువు రెడ్యం సునీల్‌కుమార్‌రెడ్డికిశుక్రవారంరోడ్డుప్రమాదంలో తీవ్ర గాయా లయ్యాయి.ఏపీ ఎస్ ఆర్టీసీ మాజీ జోనల్ చైర్మన్ రెడ్యం వెంకట సుబ్బారెడ్డి స్వయంగా సునీల్ కుమార్ రెడ్డిని కడప నగరంలోని జె. బి. ఆసుపత్రి కి తీసుకెళ్లి సంబందిత వైద్యుడుడాక్టర్‌జహంగీర్‌బాషాతోచర్చించిమెరుగైన వైద్య సేవలు అందించాలని కోరారు. చేయి లోని ఎముక చిట్లిందని, 2,3 వారాలు విశ్రాంతి తీసుకోవాలని డాక్టర్‌సూచించారు.సునీల్‌త్వరిత గతిన కోలుకోవాలని రెడ్యం ఆకాంక్షించారు.

# ముద్దాయి అరెస్ట్ : అక్రమ మద్యం స్వాధీనం

**రాజంపేట ప్రతినిధి మేజర్ న్యూస్ :** శనివారం రాజంపేట సెబ్ పోలీస్ వారు జరిపిన దాడులలో ఊటుకూరు పంచాయతీ వెంకట రాజంపేట గ్రామానికి చెందిన కట్టా నారాయణ అను వ్యక్తి వద్ద నుంచి గోవా రాష్ట్రం నకు సంబంధించిన 72 మద్యం బాటిళ్లను స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేయడమైనది. ఈ దాడులలో ఎస్ఐ సంధ్య కానిస్టేబుల్ పృద్వి, రమణ , చిదంబరయ్య, రంగయ్య, ప్రమీల పాల్గొన్నారు

# మెగా డీఎస్సీ కాదు...దగా డీఎస్సీ



## సింహాద్రిపురం మండల కన్వీనర్ మారెడ్డి జోగి రెడ్డి

**పులివెందుల మేజర్ న్యూస్ :** జగన్ రెడ్డి వదిలింది మెగా డీఎస్సీ కాదు...దగా డీఎస్సీ అంటూ పులివెందుల మున్సిపల్ లోని టీడీపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రింట్ మీడియా సమావేశంలో మాట్లాడుతూ50,892 ఖాళీలుంటే, 6,100 పోస్టులకే నోటిఫికేషన్ ఇవ్వడం నిరుద్యోగుల్ని వంచించడమేడీఎస్సీ పేరుతో ఎన్నికల్ని దృష్టిలో పెట్టుకొనే జగన్ రెడ్డి కొత్త డ్రామాకు తెర తీశారని ఆయన అన్నాడు.. నిరుద్యోగుల్ని మరోసారి వంచించడానికి సిద్ధమయ్యాడు సీఎం జగన్ అని జోగి రెడ్డి వాపోయారు..జనవరి 1న జాబ్ క్యాలెండర్ విడుదల చేస్తానని నాలు గన్నరేళ్లు జగన్ చేసింది ఏం లేదని కేవలం తన తాడేపల్లికే పరిమితమయ్యాడాని చెప్పుకొచ్చాడు... కేంద్ర ప్రభుత్వం రాష్ట్రంలో 50,892 ఉపాధ్యాయ పోస్టుల ఖాళీలను గుర్తించింది కానీఇప్పుడు జగన్ రెడ్డి కేవలం 6,100 ఇచ్చి చేతులు దులుపుకుంటున్నారు.నిరుద్యోగుల ఆశలపై నీళ్లు చల్లేలా బొత్సా కల్లబొల్లి మాటలు చెప్తున్నారు. ఎన్నికల హామీల్లో భాగంగా చేసిన ఏటా మెగా డీఎస్సీ.. జాబ్ క్యాలెండర్.. 2.32 లక్షల ప్రభుత్వ ఉద్యోగాల భర్తీ ఏమయ్యాయో జగన్ సమాధానం చెప్పాలిజగన్ నిర్వాకంతో దేశవ్యాప్తంగా 11శాతం నిరుద్యోగం ఉంటే... ఏపీలో 24శాతం ఉంది. యువతను వంచించి రాష్ట్రాన్ని నిరుద్యోగాంధ్రప్రదేశ్ గా జగన్ మోహన్ రెడ్డి మార్చారు. కల్తీ మద్యం అమ్మకాలతో మద్యమద్యాంధ్రప్రదేశ్ గా.... గంజాయి ఉత్పత్తిలో నంబర్ వన్ గా రాష్ట్రాన్ని చేసి గంజాయాంధ్రప్రదేశ్ గా మార్చిన ఘనత జగన్ రెడ్డే. ఉద్యోగాలు, ఉపాధి కల్పించలేని జగన్ రెడ్డి చేతగానితనంతో రాష్ట్రవ్యాప్తంగా 1745 మంది యువత బలవన్మరణాలకు పాల్పడ్డారు.రాష్ట్రంలో ఉంటే గంజాయి.. కల్తీ మద్యం తాగి సైకోలు అవుతామన్న భయంతోనే యువత ఉపాధి కోసం పొరుగురాష్ట్రాలకు వలస పోతున్నారు. టీడీపీ రాష్ట్రాన్ని పెట్టుబడులకు హబ్ గా మార్చితే... జగన్ రెడ్డి రాష్ట్రాన్ని గంజాయికి హబ్గా మార్చారు. దేశంలో ఎక్కడ గంజాయి పట్టుబడిన దాని మూలాలు ఆంధ్రప్రదేశ్ లోనే ఉండటం జగన్ రెడ్డి అరాచక పాలనకు నిదర్శనం.అధికారా వైకాపా నేతల కనుసన్నల్లో గంజాయి స్మగ్గింగ్ జరుగుతోంది.గంజాయి మత్తులో పడి యువత జీవితాలు నాశనం అవుతున్నాయి.అధికార పార్టీ నాయకులతో పాటు అధికారులు కూడా గంజాయి రవాణాకు పాల్పడుతున్నారు. గంజాయి మాఫియాకి ఏపీ సర్కారు పెద్దల అండదండలున్నాయని తెలిసిన పోలీసులు గంజాయి పెడ్లర్ల అవతారం ఎత్తారు.22 కిలోల గంజాయితో కాకినాడ ఏపీఎస్పీ 3వ బెటాలియన్ హెడ్ కానిస్టేబుల్, మరో కానిస్టేబుల్ హైదరాబాద్ పోలీసులకు చిక్కారు. ఏపీలో పోలీసులే గంజాయి స్మగ్లర్లుగా మారారు, ఇంతకన్న దౌర్భాగ్యం ఏం ఉంటుంది.టీడీపీ పాలనలో ఏపీ పెట్టుబడుల్లో ప్రథమ స్థానంలో ఉంటే.. నేడు గంజాయి రవాణాలో ప్రథమ స్థానంలో ఉంది. ముఖ్యమంత్రి సభ కోసం ఇంటర్మీడియట్ పరీక్ష వాయిదా విడ్డురమని జిల్లా కార్యదర్శి గడ్డం అమర్ పేర్కొంటూ విద్యార్థులు వైకాపా నాయకులను మోహన్నే ముస్తున్నారని మీడియా సమావేశంలో చెప్పుకొచ్చారు..విద్యార్థుల జీవితాలతో జగన్ రెడ్డి ఆడుకుంటున్నారు. జగన్ సభ కోసం విద్యార్థుల పరీక్షను వాయిదా వేయడం దారుణం. ముఖ్యమంత్రి విద్యార్థలకు జగన్ మావా కాదు... సైకో మామా.... జనాలను తరలించేందుకు బస్సులు కావాలనే ఉద్దేశంతో పరీక్షను వాయిదా వేయడమంటే... విద్యావ్యవస్థలో ప్రమాద ఘంటికలు మోగించడమే.విద్యా వ్యవస్థతో జగన్ రెడ్డి రాజకీయాలు చేస్తున్నారు. సభ కోసం 5 లక్షల మంది విద్యార్థుల పరీక్షలు వాయిదా వేయకూడదని ఈ ఫస్ట్ క్లాస్ స్టూడెంట్ కి తెలియదా అని సింహాద్రిపురం మండలంలోని లోమడ గ్రామ నాయకులు అంకిరెడ్డి ప్రసాద్ రెడ్డి అన్నారు..

# అగ్రికల్చర్ అసిస్టెంట్ మృతికి కారుకులపై చర్యలు తీసుకోవాలి

## – గ్రామ,వార్డు సచివాలయం ఎంప్లాయిస్ సమాఖ్య డిమాండ్



**మదనపల్లె,మేజర్ న్యూస్ :** ఉన్నతాధికారుల ఒత్తిడితో గ్రామ సచివాలయం అగ్రికల్చర్ అసిస్టెంట్ ఆత్మహత్య చేసుకోవడం బాధాకర మని, ఆత్మహత్యకు కారణమయిన అధికారులపై చర్యలు తీసుకోవాలని గ్రామ,వార్డ్ సచివాలయం ఎంపా ్లయిస్ సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు గుడి నాగరాజు ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా శని వారం ఆయన మాట్లాడుతూ బాపట్ల జిల్లా,చావాలి రైతు భోరోసా కేంద్రంలో పని చేసె పూజితపై అధికారులు ఒత్తిడి తీసుకురావడంతో ఆత్మహత్య చేసుకొని చనిపోయింద న్నారు.అక్కడ అగ్రికల్చర్ ఆఫీసర్, ఏడీఏల ఒత్తిడి వలనే ఆత్మహత్యకు పాల్పడ్డారని ఆరోపిం చారు.సచివాలయ ఉద్యో గులకు లక్ష్యాలను నిర్దేశిస్తూ వాటిని పూర్తి చేయక పోతే సస్పెండ్ చేస్తామని బెదిరించారన్నారు.రైతు భరోసా కేంద్రాలలో ఎరువులు విక్రంచాలని టార్గెట్లు పెట్టి,అవి టార్గెట్ కాకపోతే సచివాలయం సిబ్బందిపై అధికారులు బెదిరింపులకు పాల్పడుతు న్నారన్నారు.సచివాలయం ఉద్యోగులకు నిత్యం టార్గెట్లు విదిస్తూ,సెలవులు కూడా లేకుండా ఈ–క్రాప్ బుకింగ్,ఈ –కేవైసీ,బీఎల్ఓ ధాన్యం కొనుగోలు,వివిధ రకాల సర్వేలతో మానసికంగా వేధించడం వలన ఉద్యోగులు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.ఇలాంటి అధికారులపై వెంటనే చెర్యలు తీసుకొని పూజిత కుటుంబానికి న్యాయం చేయాలని కోరారు.ఇలాంటి ఘటనలపై ప్రభుత్వం స్పందించకపోవడం శోచనీయమన్నారు.ప్రభుత్వం వెంటనే స్పందించి మృతి చెందిన పూజిత కుటుంబానికి 50 లక్షలు ఎక్సగ్రేషియా చెల్లించి,వారి కుటుంబంలో ఒకరికి ప్రభుత్వంఉద్యోగంకల్పించాలని, సంబంధిత అధికా రులపై చర్యలు తీసుజకోవాలని,లేనియెడల రాష్ట్ర వ్యాప్తంగా సచివాలయం ఉద్యోగులందరం కలసి ఆందోళనలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు.

# క్రిస్టియన్ మైనార్టీల పథకాలు అమలు చేయడంలో ప్రభుత్వం విఫలం

## టిడిపి ఇన్చార్జి భూపేష్ రెడ్డి



**జమ్మలమడుగు మేజర్ న్యూస్ :** క్రిస్టియన్ మైనార్టీల సంక్షేమ పథకాలను జగన్ ప్రభుత్వం అమలు చేయలేక రద్దు చేసినందుకుగాను జమ్మలమడుగు తెలుగుదేశం పార్టీ కార్యాలయం నుండి అంబేద్కర్ విగ్రహం వరకు నిరసన ర్యాలీ కార్యక్రమం చేపట్టిన జమ్మలమడుగు తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి భూపేష్ సుబ్బరామిరెడ్డి , క్రిస్టియన్ మైనార్టీ సోదరులు. అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి జరిగింది. శనివారం ఈ సందర్భంగా భూపేష్ రెడ్డి మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డి అధికారంలోకి వచ్చినప్పటినుండి మైనారిటీలపై దాడులు అధికమయ్యాయి అన్నారు.అలాగే క్రిస్టియన్ల కు ఇచ్చే క్రిస్మస్ కానుక వంటి ఎన్నో పథకాలను తీసివేశారన్నారు.ఇవన్నీ ప్రజలు గమనిస్తున్నారని రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు ని ముఖ్యమంత్రిగా నన్ను ఎమ్మెల్యే గా గెలిపించాలని అన్నారు. ఇలాంటి ప్రభుత్వానికి ప్రజలందరూ గుణపాఠం చెప్పాలని అన్నారు ఈ కార్యక్రమంలోరాష్ట్ర కార్యదర్శి రమణారెడ్డి, దేవగుడి యూత్, రాష్ట్ర క్రిస్టియన్ మైనార్టీ అధ్యక్షులు స్వామి దాస్, రాష్ట్ర కిషన్ మైనార్టీ ఉపాధ్యక్షుడు చదిపిరాళ్ళ రమేష్ రెడ్డి, ఫిలిప్,సంతోష్, జయచంద్ర, మద్దిలేటి, శంకర్, నాగరాజు, పుల్లన్న, చెన్నయ్య, ఇమ్మానియేల్, పుల్లన్న, రాజు, గురప్ప, సురేష్, రాజ్ కుమార్, భాస్కర్, ప్రభాకర్, క్రిస్టియన్ మైనార్టీ నాయకులు, తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు దేవగుడి కుటుంబ అభిమానులు పాల్గొన్నారు.

# ప్రొద్దుటూరులో దొంగతనం



**ప్రొద్దుటూరు, మేజర్ న్యూస్:** పట్టణంలోని ఆర్ట్స్ కాలేజీ రోడ్డు లో దొంగతనం జరిగిన సంఘటన శనివారం వెలుగులోకి వచ్చింది. ఈ సం ఘటనకు సంబంధించిన పూర్తి వివరాలు స్థానికుల కథనం మేరకు... స్థానిక విజయకుమార్ సర్కిల్ లోని మాస్టర్స్ కాలేజీ నందు లెక్చరర్ గా పనిచేస్తున్న సంజీవ కుటుంబంతో కలిసి దైవ దర్శనం నిమిత్తం ఆళ్ళగడ్డకు వెళ్ళారు. కాగా ఇంట్లో ఎవరూ లేని విషయాన్ని గమనించిన దుండగులు ఇంటి ప్రధాన ద్వారానికి వున్న తాళాలు పగలగొట్టి బీరువాలోని రెండు తులాల బంగారు, దాదాపు 40 వేల రూపాయలు డబ్బు చోరీ చేశారని బాధితుడు వాపోతున్నాడు.శనివారంఉదయం ఇంటి ప్రధాన వాకిలి తెరిచి ఉండటం చూసినఇరుగుపొరుగు వారు సంజీవకు ఫోన్ ద్వారా సమాచా రమివ్వగా, ఆయన ప్రొద్దుటూరుకు చేరుకున్నారు. సమాచారం అందుకున్న పోలీసులుసంఘటనస్థలానికిచేరుకొనివివరాలు సేకరించే పనిలో పడ్డారు. ఈ సంఘటనకు సంబంధించిన పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.



**రైల్వే కోడూరు మేజర్న్యూస్ :** రైల్వే కోడూరు పట్టణంలో గ్రామ పంచాయతీకి స్థానిక ఉప సర్పంచ్ తోట శివ సాయి 2.60 లక్షల రూపాయలు తన స్వంత నిధులతో కొనుగోలు చేసి రోడ్డు స్వీపింగ్ మిషన్ ను పం చాయతీకిశనివారంఅందజేశారు.ఈకార్యక్రమంలోవైసీపీ పట్టణ అధ్య క్షుడు సి హెచ్ రమేష్, సర్పంచ్ బుడిగి శివయ్య, ఈవో ప్రసాద్, అం దరూ కలిసి క్షుణ్ణంగా మిషన్ పనితీరును పరిశీలించారు.ఉప సర్పంచ్ తోట శివ సాయిని స్థానిక ప్రజా ప్రతినిధులందరూ అభినందనలు తెలియజేశారు.

# ఈవీఎంల స్ట్రాంగ్ రూముల నిర్వహణలో ఎటువంటిలో పాలు ఉండకూడదు

## జిల్లా కలెక్టర్ అభిషిక్త్ కిషోర్

**అన్నమయ్య బ్యూరో,మేజర్ న్యూస్ :** ఈవీఎంల స్ట్రాంగ్ రూముల నిర్వ హణలో ఎటువంటి లోపాలు ఉండకూడదని జిల్లా కలెక్టర్ అభిషిక్త్ కిషోర్ అధికారులను ఆదేశించారు. శనివారం మధ్యాహ్నం రాజంపేట లోని అన్నమాచార్య ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్సెస్ కళా శాలలో ఏర్పాటుచేసిన ఈవీఎంల స్ట్రాంగ్ రూములను ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ స్ట్రాంగ్ రూముల నిర్వహణలో ఎటువంటి లోపాలు ఉండకూడదన్నారు. ఎన్నికల నిర్వహణలో స్ట్రాంగ్ రూముల ఏర్పాటు వాటి నిర్వహణ అత్యంత కీలకమని పేర్కొన్నారు. స్ట్రాంగ్ రూముల మ్యాప్ లను బట్టి ఈవీఎం మెషిన్లను తగిన రీతిలో ఏర్పాటు చేయాలన్నారు. స్ట్రాంగ్ రూములలోకి నీరు ఎట్టి పరిస్థితులలో రాకుండా జాగ్రత్త పడాలన్నారు. ఎన్నికల నిర్వ హణకు సహకారం అందించాలని కళాశాల ప్రిన్సిపాల్ ని కలెక్టర్ కోరగా, కళాశాల నుంచి పూర్తి సహకారం అందిస్తామని ప్రిన్సిపల్ కలెక్టర్కు తెలియజేశారు. ఈ తనిఖీ లో రాజంపేట ఆర్డిఓ మోహన్ రావు, రాజంపేట మండల తాసిల్దార్ సుబ్రహ్మణ్యం రెడ్డి, రెవెన్యూ అధికారులు, కళాశాల అధ్యాపకులు, తదితరులు పాల్గొన్నారు.



## లాల్ కృష్ణ అద్వానీకి భారతరత్న కేంద్ర ప్రభుత్వం ప్రకటించినందుకు బిజెపి ఆధ్వర్యంలో సంబరాలు



**రాజంపేట ప్రతినిధి మేజర్ న్యూస్ :** శనివారం రాజంపేటలోని బిజెపి కార్యాలయంలో బిజెపి పార్టీలో రాజకీయ కురువృద్ధుడు అయోధ్య రథయాత్రకు సారథ్యం వహించి కన్యాకుమారి నుండి కాశ్మీర్ వరకు రథయాత్ర చేసిన రామ భక్తుడు మాజీ ఉప ప్రధానమంత్రి మాజీ బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు శ్రీ లాల్ కృష్ణ అద్వానీ కి కేంద్ర ప్రభుత్వం భారతరత్న ప్రకటించినందుకు బిజెపి కార్యాలయం దగ్గర మార్కెట్ సముదాయం నందు టపాసులు కాల్చి మిఠాయిలు పంచుకొని సంబరాలు చేసుకోవడం జరిగింది. ఈ సందర్భంగా బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మరియు నంద్యాల జిల్లా ఇన్చార్జి పోతుగుంట రమేష్ నాయుడు మాట్లాడుతూ అద్వానీకి భారతరత్న వచ్చిందే అంటే కార్యకర్తలు అందరికి కూడా వచ్చినంత సంతోషంగా సంబరాలు చేసుకోవడం జరుగుతుంది అని అన్నారు ఎందుకంటే పార్టీ రెండు స్థానాలు నుంచి ఈరోజు 303 స్థానాలకు ఎదిగిందంటే దాని వెనక ఎంతో కృషి పట్టుదల అలుపెరగకుండా నిరంతరం ప్రజల మధ్యలో ఉండి భారతదేశం మొత్తం రథయాత్ర పేరుతో మరియు సమస్యల పేరుతో తిరిగిన ఏకైక వ్యక్తి అద్వానీకారని అలాగే వారు భారత దేశ ఉప ప్రధానిగా ఉన్నప్పుడు పోగ్రాంలో అణు పరీక్షలు నిర్వహించి ప్రపంచాన్ని నివ్వరపరిచేలాగా భారతదేశ జెండాను రెపరెపలాడించే చేసిన ఘనత కూడా లాల్ కృష్ణ అద్వానీకి దక్కుతుందని వారన్నారు. అలాగే వారు విలువల మేరున గధీరుడు... జాతిని జాగృతం చేసిన అభినవ పార్థుడు...జాతీయ యవనికపై తల పండిన రాజకీయ యోధుడు...అయోధ్య ఉద్యమ రథసారథి...హిందూ సమాజ సంఘటిత వారధి...నాలాంటి కార్యకర్తలెం దరినో నడిపించిన మార్గదర్శి, మాజీ ఉప ప్రధానమంత్రి శ్రీ లాల్ కృష్ణ అద్వానీ కి భారతరత్న ప్రకటించిన నేపథ్యంలో వారికి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో బిజెపి ఓబీసీ మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి పట్టుపగల ఆదినారాయణ పట్టణ ప్రధాన కార్యదర్శి జే కే నాగరాజు పట్టణ ఉపాధ్యక్షులు పెనుగొండ రమణ బీజేవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పి సూర్యచంద్ర బిజెపి పార్లమెంట్ నాయకులు తోట నగేష్ బిజెపి సీనియర్ నాయకులు సుబ్బరాయుడు శాస్త్రి మహిళా మోర్చా నాయకురాలు తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా శ్రీశ్రీశ్రీ హజరత్ మస్తుమియ్యావలీ గంధమహోత్సవం





**సిద్దవటం మేజర్ న్యూస్ :** మండలకేంద్రమైన సిద్దవటం బత్తేరు కట్ట వద్ద వెలసిన శ్రీశ్రీశ్రీ హజరత్ మస్తుమియ్యావలీ గంధమహోత్సవం శనివారం ఘనంగా జరిగింది. గంధమహోత్సవం సందర్భంగా జెండాను మస్తుమియ్యావలీ దర్గా నుంచి కడప – బద్వేలు ప్రధాన రహదారి గుండా ఊరేగింపుగా మాబుశుభహాని దర్గా వద్దకు తీసుకెళ్లి అక్కడ ప్రార్ధనలు చేశారు. అనంతరం మాబుశుభహాని దర్గా నుంచి జెండాను ఊరేగింపుగా తీసుకొచ్చి మస్తుమియ్యావలీ దర్గాలో ప్రతిష్టించారు. గంధమహోత్సవం సందర్బంగామత సామారస్యానికి ప్రతీకగా హిందూ, ముస్లిం సహోదరులు ప్రార్ధనలునిర్వహించారు.అలాగేఆదివారంఉరుసుమహోత్సవం సందర్భంగా అన్నదానం కార్యక్రమం జరుగుతుందని నిర్వాహకులు తెలిపారు.

## చింతకొమ్మదిన్నె ఎంపీడీవోగా షకీలా బేగం



**చింతకొమ్మదిన్నె మేజర్ న్యూస్ :** చింతకొమ్మదిన్నె ఎంపీడీవో గా బాధ్యతలు చేపట్టిన షకీలా బేగం, ఎన్నికలు వస్తున్న సందర్భంగా జిల్లాలోని ఎంపీడీవోలను ఇతర జిల్లాలకు ట్రాన్ఫర్ల చేయడం జరిగింది, అదేవిధంగా చింతకొమ్మది కు శనివారంఎంపీడీవోగా బాధ్యతలు చేపట్టిన షకీలాబేగం,ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూఅనంతపురం జిల్లా నుంచి ట్రాన్ఫర్ పైన ఇక్కడికి రావడం జరిగిందన్నారు, అదేవిధంగా కర్నూలు జిల్లాలో కూడా పలు మండలాల్లో పనిచేసినట్లు పేర్కొన్నారు..

## చిన్నమండెం ఎంపీడీవోగా బాధ్యతలు చేపట్టిన బి రామకృష్ణ

**చిన్నమండెం మేజర్న్యూస్ :** చిన్నమండెం మండలంలో ఎంపీడీవో గా శనివారం బి రామకృష్ణ బాధ్యతలు చేపట్టినట్లు అధికారులు తెలిపారు ఈయన అనంతపురం జిల్లా నుంచి చిన్నమండ మండలానికి ఎంపీడీవో గా బదిలీపై వచ్చినట్లు వారు పేర్కొన్నారు ఎన్నికల సందర్భంగా అనంతపురం జిల్లా నుంచి అన్నమయ్య జిల్లాకు ఎంపీడీవోగా నియమించినట్లు వారి తెలిపారు.

## అన్ని దానాలలో అన్నదానం మిన్న



**ప్రొద్దుటూరు, మేజర్న్యూస్:** రాష్ట్ర బీసీ నాయకులు, ప్రొద్దుటూరు కృష్ణాలయ కమిటీ చైర్మన్, షూటింగ్ బాల్ కడప జిల్లా అధ్యక్షులు చల్లా రాజగోపాల్ యాదవ్ ఆధ్వర్యంలో శనివారం సందర్భంగా స్థానిక కొర్రపాడు రోడ్డు లోని పాత బస్టాండ్ వద్ద అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సేమియా పాయసం, పప్పు, అన్నం, పెరుగు అన్నం, ఊరగాయతో కూడిన నాణ్యమైన ఆహారాన్ని దాదాపు 800 మందికి అందజేశారు.కాగా ఈ వారం చల్లా రాజగోపాల్ యాదవ్ అందుబాటులో లేకున్నా ఆయన సోదరుడు చల్లా రవిశంకర్ యాదవ్ నేతృత్వంలో మిత్రులు, శ్రేయోభిలాషులు ఈ శనివారం నాడు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. చల్లా రవిశంకర్ యాదవ్, బంగి శివప్రసాద్, సీతంపల్లి రమణ. మూరబోయిన శ్రీనివాస్ యాదవ్, చింతల రాఘవేంద్ర యాదవ్, నేలటూరు సంజీవ్ రాయుడు యాదవ్, నేలటూరు దస్తగిరి, సోమాపురం చక్రవర్తి, టైలర్ ప్రసాద్, ఇడమడక ప్రభాకర్, హరీష్, పూల అన్వర్ భాష, పాల్గొన్నారు.

## కలిచెర్ల వాసి దుబాయిలో మృతి...



మృతుడు షేక్ షబ్బీర్ వలి ఫైల్ ఫోటో

**పెద్దమండ్యం, మేజర్ న్యూస్ :** పెద్దమండ్యం మండలంలోని కలిచెర్లకు చెందిన షేక్ ఆసన్ వల్లి కుమారుడు షబ్బీర్ వల్లి బతుకుదేరువు కోసం సుమారు మూడు నెలల క్రితం కూలీ కోసం దుబాయ్ వెళ్ళాడు అయితే శుక్రవారం మసీదుకు వెళ్లి ప్రార్ధనలు ముగించుకొని రూమ్ కు వచ్చి గుండె పోటు రావడంతో మృతి చెందినట్లు తెలిపారు.బ్రతుకు దేరువు కోసం ఉన్న ఊరును ,దేశాన్ని వదిలి గల్ఫ్ దేశము ఆయన దుబాయ్ కు కూలికోసం పోయి మృతి చెందటంతో కుటుంబ సభ్యులు కన్నీటి పర్వంతమయ్యారు.మృతినికి భార్య, ఐదుగురు ఆడపిల్లలు, ఒక్క కుమారుడు ఉన్నారు. ఇంటి పెద్ద కోల్పోవడంతో ప్రభుత్వం అధికారులు స్పందించి మృతిని కుటుంబాన్ని ఆదుకోవాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు.

## సైకిల్ గుర్తుకు ఓటేయాలి



**ప్రొద్దుటూరు, మేజర్ న్యూస్:** రానున్న ఎన్నికలలో సైకిల్ గుర్తుకు ఓటేయాలని మాజీ ఎమ్మెల్యే నంద్యాల వరదరాజులరెడ్డి తెలిపారు. శనివారం మండల పరిధిలోని దొరసానిపల్లెలో ఆయన ఆధ్వర్యంలో 60వరోజు నిర్వహించిన బాబుషూరిటీ భవిష్యత్తుకు గ్యారంటీ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో ప్రజలు కార్యకర్తలు భారీగా హాజరయ్యారు. వరదరాజులరెడ్డి, కొండారెడ్డిని గజమాలతో స్వాగతంపలికి అడుగడుగునా స్థానిక నాయకులు కార్యకర్తలు జననీరాజనాలు పలికారు. ఈ కార్యక్రమంలో నాయకులు నంద్యాల కొండారెడ్డి, మాజీ ఎమ్మెల్సీ బచ్చల పుల్లయ్య, మాజీ మున్సిపల్ చైర్మన్ ఆసం రఘురామిరెడ్డి, తెదేపా కడప పార్లమెంట్ సెక్రెటరీ సిద్ధారెడ్డి నాగమునిరెడ్డి గారు,తెదేపా పట్టణ మాజీ అధ్యక్షుడు ఘంటశాల వెంకటేశ్వర్లు, మాజీ సర్పంచ్ పాతకోట భాస్కర్ రెడ్డి,స్థానిక నాయకులు మాడెం సుధాకర్ రెడ్డి,ఎంకాల సుధాకర్ రెడ్డి,నరాల భాస్కర్ రెడ్డి,రమణా రెడ్డి,పాణ్యం సుబ్బరాయుడు, మధుసూధన్ రెడ్డి, రజకసంఘంనాయకుడు చంద్రాయుడు, లిఖిత్ కుమార్ రెడ్డి, వెంకట సుబ్బారెడ్డి, ఈ. వి. సుబ్బారెడ్డి, లక్ష్మి నారాయణ రెడ్డి, నరసింహ రెడ్డి,అరవ రాజా,అరవ రమేష్, చిమ్మని కృష్ణ,సురేష్ రెడ్డి,బోనం గురివి రెడ్డి, సుధాకర్, సింగరయ్య, శివ, చంటి, నాగరాజు, శేఖర్, వెంకట సుబ్బయ్య, వెంకటేష్, సుందర్, ఆంజనేయులు, ముని కుమార్,కుమార్, సాయి, చెన్న కేశవ,సుబ్బరాయుడు, అంజన్, వద్ది బాలుడు లక్ష్మి పేట గురివి రెడ్డి మార్తల గురివిరెడ్డి అర్కటవేముల కృష్ణారెడ్డి శ్రీధర్ రెడ్డి గోపవరం లక్ష్మణ్ బొర్రా రామాంజనేయులు శెట్టిపల్లె భాస్కర్ రెడ్డి పాములేటి నర్సింహులు బద్వేలి రవీంద్రారెడ్డి చీమల రాజశేఖర్ రెడ్డి సుబ్బారెడ్డి వద్ది ఓబులేసు నక్కలదిన్నె సుబ్బారెడ్డి పల్లేటి రాముడు మార్తల రఘునాథ్ రెడ్డి రాజుపాలెం శివారెడ్డి దస్తగిరి రిటైర్డ్ లెక్చరర్ జిసిపుల్లయ్య ప్రతాపరెడ్డి భగతిసింగ్ కాలనీ శంకర్ గుండ్లూరు రమణ పల్లా శంకర్ నారాయణ శ్రీరామమూర్తి మార్తల శ్రీనివాసులరెడ్డి శ్రీధర్ రెడ్డి ఆవుల జయరామకృష్ణారెడ్డి దేవిరెడ్డి జయరామిరెడ్డి వెంకటయ్య ఎరన్న నాగార్జున సాంబ శివుడు ద్వార్శల వెంకటరామరెడ్డి ఆంజనేయులు తలారి రమేష్ కేశేపల్లి నాగరాజు కేశేపల్లి పరమేశ్, టిఎన్ఎస్ఎఫ్ రాజేష్ మోష గూడామల్లి ఈశ్వరరెడ్డి రాజుపాలెం సంజీవరెడ్డి పొట్టిపాడు ప్రతాప్ వెంకటసుబ్బయ్య వీరుడు ప్రతాప్ రెడ్డి వెంకటస్వామి చెన్నమరాజుపల్లె వెంకటసుబ్బయ్య సుబ్బారెడ్డి మార్తల శేఖర్ రెడ్డి మార్తల భాస్కర్ రెడ్డి ఉప్పలూరుశ్రీనివాసులరెడ్డిభోగాలగంగిరెడ్డి నంద్యాల ముకుంద్ రెడ్డి నంద్యాల అరుణ్ రెడ్డి కాట్ రెడ్డి దొడియం వెంకటసుబ్బారెడ్డి ఉప్పలూరు శ్రీనివాసులరెడ్డి రాచమల్ల శీను వెంకటస్వామి బిబాబు మైనార్టీ నాయకులు గఫార్, ఖాదిర్ పాల్గొన్నారు.

## అమృత నగర్ సమస్యలు అధికారులకు పట్టవా

**ప్రొద్దుటూరు, మేజర్ న్యూస్:** అమృత నగర్ సమస్యలు అధికారులకు పట్టవా అని సిపిఎం కార్యదర్శి సత్యనారాయణ ప్రశ్నించారు. శనివారం స్థానిక తహసిల్దార్ కార్యాలయం వద్ద అమృత నగర్ మౌలిక వసతులు కల్పించాలని సిపిఎం ఆధ్వర్యంలో 10 వ రోజు ధర్నా నిర్వహించారు. ఈ ధర్నాను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ 2008లో ప్రొద్దుటూరు పేదలకు అమృతనగర్ లో స్థలాలు ఇచ్చారే కానీ, మౌలిక వసతులు కల్పించకుండా వదిలేశారని, అయినా కూడా పేద ప్రజలు దాదాపుగా రెండు లక్షల రూపాయల ఖర్చు చేసి బేస్ మట్టాలు వేసుకున్నారని, అయితే అక్కడ మౌలిక కల్పించకపోవడం వలన వేసుకున్నటువంటి బేస్ మట్టాలు శిథిలావస్థకు చేరాయని వివరించారు. ఈ రకంగా అధికారులు పట్టించుకోక పోవడం వలన పేదలు భారీగా నష్టపోయారని అన్నారు. దీనిపై సోమవారం తహసిల్దార్ కార్యాలయానికి తాళాలు వేస్తామని హెచ్చరించారు. ఈ ధర్నాలో లత, పద్మావతి, సుహాసిని, హసీనా, వెంకటేశ్వర్లు, షబీర్ తదితరులు పాల్గొన్నారు.

